# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 13, మార్చి 2024 | 16 పేజీలు




## ఎన్నికల పట్ల ఆత్మవిశ్వాసం కలిగేలా ప్లాగ్ మార్చ్

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఐపిఎస్

నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి: రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు తాము ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం, బరోసా, భద్రత కలిగేలా జిల్లా పోలీసులు ఐటిబిపి కేంద్ర సాయుధ బలగాలు ప్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించడం జరిగింది అని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.



16లో...

### రెండవ రోజు శాస్త్రోక్తంగా సాగిన

# యాదగిరీషుని వార్షికబ్రహ్మోత్సవాలు





యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. మంగళవారం శ్రీస్వామి వారికి ఉదయం నిత్యారాధనల అనంతరం, ఉదయం 8 గంటలకు అగ్నిప్రతిష్ట, తదుపరి ధ్వజారోహణం కార్యక్రమాలను శ్రీ పాంచరాత్ర ఆగమన శాస్త్రానుసరంగా ప్రధానార్చకులు, ఉపప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, పారాయణీకులు, ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

2లో..

### పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ

## డబ్బులు దండుకుంటున్న

# దళారులు

- రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్న వైనం
- ఫణిగిరి గట్టు మోడల్ కాలనీలో దళారీ రాజ్యం
- అనుమతులు లేకుండానే ఇండ్ల నిర్మాణం
- సమగ్ర సర్వేలో వెల్లడవుతున్న అక్రమార్కుల ఆగడాలు

హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త : హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు వద్దగల మోడల్ కాలనీ సమీపంలో 25 ఎకరాలలో పేదలకు ఇంటి నిర్మాణంకోసం కేటాయించిన స్థలాల్లో ఇంటి స్థలం ఇప్పిస్తామంటూ కొంత మంది దళారులు అమాయకుల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేస్తూ ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు తీసుకుంటున్నట్లు కొంతమంది బాధితులు పేర్కొంటున్నారు. 2012 సంవత్సరంలో అప్పటి మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేదలకు ఇండ్లు నిర్మించడం కోసం దేవాదాయభూమిని కొనుగోలుచేసి అందులో 25 ఎకరాలు నిజమైన పేదలకు ఒక్కొక్కరికి 140 గజాల చొప్పున ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించుకొని అందులో కొంత మందికి హుజూర్‌నగర్- మిర్యాలగూడ రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన 150 మందికి ఇక్కడ పట్టాలు ఇవ్వడం జరిగింది. అంతేగాకుండా ఎన్‌ఎస్‌పి కాలువ కట్టల వెంట గుడిసెలు వేసుకున్న మరి కొంత మందికి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టాలు ఇచ్చారు.

వివరాలు 2లో..



## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలి

### రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్


జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

2వ పేజీలో...



## ఇంటర్ విద్యార్థుల పరీక్షా కేంద్రాలు పరిశీలన

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



16లో...

# పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ డబ్బులు దండుకుంటున్న దళారులు

మొదటి పేజీ తరువాయి

ఇక్కడ 421మందికి పట్టాలు ఇస్తే ఇందులో చాలా మంది ఇండ్లు నిర్మించుకోలేక పోవడం, మరికొంత మంది ఇండ్లు వేరే వారికి అమ్ముకోవడం జరిగింది. పేదలుగా ఇండ్లు పొందిన కొంతమంది తమకు వచ్చిన ఇంటి స్థలాన్ని రూ.4 లక్షల నుంచి రూ.5లక్షలకు అమ్ముకున్న సంఘటనలు కోకొల్లలు. ఇదికాకుండా ఇక్కడ ఉన్న ఖాళీ జాగాలో పదుల సంఖ్యలో అనగా 200 మందికిపైగా పట్టాలు లేని కొంత మంది ఇక్కడకు వచ్చి అనుమతి లేకుండానే ఇండ్ల నిర్మాణం చేపట్టి ప్రస్తుతం పట్టాలు ఇవా ్వలని కోరుతున్న సంఘటనలు వందల్లో ఉన్నాయి. అలాగే పట్టణంలో చాలా మంది ఇండ్లు పొందడం కోసం ప్రయత్నిస్తున్న తరుణంలో కొంతమంది దళారులు వారికి ఇండ్లు ఇప్పిస్తామంటూ వారి వద్దనుంచి ఆధార్‌కార్డు, రేషన్ కార్డ్ తోపాటు రూ.10 వేల నుంచి రూ.20 వేలవరకు వసూలు చేస్తూ ఒక దరఖాస్తును వారి ముందు నింపి అధికారికంగా ఇండ్ల పట్టాలు ఇచ్చేటపుడు మీ పేరు లిస్ట్‌లో వచ్చేలా చూస్తామని, ఇండ్లు మంజూరైన తర్వాత ఇంకా కొంత మొత్తం ఇవ్వాలని షరతులు పెడుతున్నట్లు తెలుస్తోంది. అలాగే ఇక్కడ ఇండ్లస్థలాలు పొందిన కొంత మంది తమ ఇండ్ల పక్కన ఉన్న ఖాళీ జాగాను కబ్జాలు చేసి బేరాలు పెడుతున్నట్లు కూడా తెలిసింది. ఈ మోడల్ కాలనీలో జరుగుతున్న ఈ దందా వెనుక కొంత మంది రాజకీయ నేతలు, రెవిన్యూ సిబ్బంది పాత్ర ఉన్నట్లు తెలుస్తుంది. ఇటీవల అధికారులు చేసిన సర్వేలో ఈ అ క్రమ దందా విషయం అధికారుల దృష్టికి వచ్చి ంది. ఈ విషయంలో స్థానిక తహసిల్దార్ నాగారు ్జనరెడ్డి స్పందిస్తూ ప్రభుత్వం అధికారికంగా పట్టాలు ఇచ్చిన వారు మాత్రమే ఇండ్లు నిర్మించుకోవాలని వాటిని అ మ్మినా కొన్నా చర్యలుంటాయని అలాంటి పట్టాలు రద్దు చేస్తామని తెలిపారు. అలాగే ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ మోసం చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చి ందని, అలాంటి వారిని నమ్మవద్దని ప్రభుత ్వం త్వరలోనే అర్హులైన వారికి చట్టబద్ధంగా ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందని, ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని అలా ంటి వారి గురించి తమకు తెలిపితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## రెండవ రోజు శాసోస్త్రక్తంగా సాగిన యాదగిరీషుని వార్షికబ్రహ్మోత్సవాలు









మొదటి పేజీ తరువాయి

ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఎం.రామకృష్ణారావు, ఉపకార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా సాయంత్రం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం బేరీపూజ, దేవతాహ్వానం, హవనము ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు బేరీపూజ, దేవతాహ్వాన ప్రత్యేకత, ,హవనం ప్రత్యేకతను భక్తులకు వివరింపజేశారు.

## ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు తాగునీరు లేక ఇబ్బందులు

- లక్షల ఆదాయం వస్తున్నా మసీద్‌లో కనీస సౌకర్యాలు కరువు
- అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోని వైనం
- నిరసన తెలిపిన ఉపవాసదీక్షదారులు

**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 12 ప్రభాతవార్త :** నియోజకవర్గకేంద్రమైన హుజూర్‌నగర్ ఉస్మానియా మజీద్‌లో రంజాన్ మాసం ప్రారంభమైన నేపద్యంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు మసీద్‌లో ఇఫ్తార్ సమయంలో తాగేందుకు కనీసం తాగునీరు లేక అల్లాడుతున్నారని ముస్లిం నాయకులు ఉస్మానియా మసీద్ కమిటి మాజీ అధ్యక్షులు మన్సూర్ అలీ తెలిపారు. మంగళవారం ఇఫ్తార్ సమయంలో ఉపవాస దీక్ష చేస్తున ్న ముస్లింలు మసీద్ ముందు సమస్యల విషయమై నిరసన వ్యక్తం చేసిన సందర్భంగా ఆయన మాట్లా డుతూ రంజాన్ ప్రారంభ విషయంలో సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎన్నో వినతులు ఇచ్చినా అవి బుట్టదా ఖలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. మసీద్ కమిటి కింద మొత్తం 45 దుకాణాలు ఉన్నాయని, వీటి నుండి లక్షల రూపాయలు అద్దె ్ల రూపంలో వస్తున్నా వక్ఫ్‌బోర్డ్ అధికారులు కనీస వసతులు కల్పించకపోవడం పట్ల విచారం వ ్యక్తం చేశారు. మంచినీరు కొనుక్కొని తెచ్చి ఉపవాసదీక్షలు విరమించే పరిస్థితి ఉండటం బాధాకరమన్నారు. మసీద్ కమిటి మూడు



సంవత్స రాలుగా ఏర్పాటు చేయకపోవడం, మసీద్ వ్యవహారాలు చూసేందుకు ఉండే వక్ ్ఫబోర్డు ఇన్‌స్పెక్టర్ అద్దెలు వసూ లు చేసుకుంటున్నారు తప్ప మసీద్‌లో కనీస వసతులు కల్పించడం లేదని విమర్శించారు. ప్రభుత్వం లేదా అధికారులు వెంటనే ఈ విషయంలో స్పందించి ఉపవా స దీక్ష ఉన్న ముస్లింల సమస్యలు తీర్చాలని మసీదులో పారిశుద్ధ్యం మెరుగుపరచడం, మంచి నీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఉపవాస దీక్ష ఉన్న ముస్లిం నాయకులు మహ్మద్ అబ్దుల్ రహీం, మహ్మద్ ఇబ్రహీం, ఎండి.షఫీ, ఎండి.హసన్‌మియా, షేక్ మజీద్, షేక్ అలీ, మోయి న్, ముస్తఫా, బాషా, గౌస్, జానీ, సలీంమియా,ఖాసిం, సాదిక్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలి




-రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్

-జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

**ప్రభాతవార్త, సూర్యాపేట:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు సజావుగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. స్వీప్ కార్యాక్రమాల నిర్వహణ, పెండింగ్ ఫారం 6,7,8 దరఖాస్తులు వంటి పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, అదనపు కలెక్టర్ లత సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రణాళిక, బందోబస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని చెప్పారు. ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఈవీఎం యంత్రాలు, నామినేషన్ల ప్రక్రియ పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోస్టల్ బ్యాలెట్, స్వీప్ కార్యక్రమాలు నిర్వహన తదితర అన్ని అంశాలతో కూడిన ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ విధులు నిర్వహణకు సిబ్బంది పూర్తి డేటా అందజేసినట్లు ధ్రువీకరణ ఇవ్వాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టటర్ రెవెన్యూ లత, డిప్యూటీ సీఈఓ శిరీష, పిడి మధుసూదన్ రాజు, ఆర్డీఓలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి లోబడి విధులు నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు

**ప్రభాతవార్త, సూర్యాపేట:** ఎన్నికల ప్రవర్తన నియమావళి లోబడి విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎలక్షన్స్‌లో భాగంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, లా అండ్ ఆర్డర్, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి, సెక్టోరల్ ఆఫీసర్స్‌కి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా, ట్రైనీ ఎస్పీ రాజేష్ మీనా, ఎస్ఎల్ఎంటిలు విప్పర్ల రమేష్, పి.వెంకటేశ్వర్లు, సిహెచ్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ధరణి ధరఖాస్తుల పరిశీలన



త్రిపురారం,12మార్చి,ప్రభాతవార్త:

వివిద రకాల భూ సమస్యల పరిష్కారం కొరకు ధరణి పోర్టల్‌లో ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకున్న ధరఖాస్తుదారుల ఆర్జీలను ముమ్మరంగా పరిశీలిస్తున్నట్లు తహసీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు.మంగళవారం స్థానికంగా మాట్లాడుతూ మండలంలోని 19 రెవెన్యూ గ్రామాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న 652 ధరణి ధరఖాస్తుల పరిశీలనకు ప్రభుత్వం ఈ నెల17 వరకు సమయం కేటాయించినందున ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తమ పరిధిలో పరిష్కార మయ్యే వాటిని వెంటనే పరిష్కరిస్తూ,సమస్యల వివిద మాడ్యూల్స్‌ను అనుసరించి ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు. మాతృ రికార్డులను పరిశీలించి,అవసరమున్న చోట సర్వే నివేదికల ఆధారంగా క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం సమస్యల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన ముమ్మరంగా భూసమస్యల పరిష్కారం కొరకు పని చేస్తున్నట్లు ఆమె తెలిపారు.తమ పరిధిలో పరిష్కారమయ్యే భూ సమస్యలపై రైతులు నేరుగా తమను సంప్రదించవచ్చన్నారు.ఆమె వెంట నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు,ఆర్ఐ గుండెబోయిన సైదులుయాదవ్,వంగూరి ఝాన్సీ,తదితరులు ఉన్నారు.

# భువనగిరి ఎంపీగా బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయం

## -బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో మూడోసారి బీజేపీ అత్యధిక మెజార్టీ సాధించనుందని భువనగిరి ఎంపీగా బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజాపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బూత్ కన్వీనర్లు రాజాపేటలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. భువనగిరి ఎంపీ స్థానానికి బీజేపీ కాంగ్రెస్ మధ్య పోటీ ఉంటుందని బీజేపీ పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ భారీ మెజార్టీతో గెలుపొందనున్నాడని, అందుకు మోడీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలే ప్రధాన కారణం అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని భువనగిరి పార్టీ అభ్యర్థి డిపాజిట్ గల్లంత కానుందని అన్నారు. ప్రపంచ దేశాలలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మోడీ భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శప్రాయుడుగా నిలిచాడన్నారు. ప్రతి ఒక్కరూ బీజేపీ పార్టీకి ఓటేయాలని దేశ రక్షణ కోసం ధర్మం కోసం భాగస్వామ్మయం కావాలని అశోక్ గౌడ్ కోరారు. రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, కుమ్మరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక వాహనాలలో హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో జరిగే అమిత్ షా సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు కార్యదర్శి శ్రీను నాయక్, ఓబీసీ జిల్లా నాయకులు కుమ్మరి లక్ష్మణ్, మండల నాయకులు బూర్గు శేఖర్ రెడ్డి, ఎర్రగోకుల వినోద్, మెండు భగవాన్ రెడ్డి, బోనాల కరుణాకర్, కోల శ్రీను, బర్మ శ్రీశైలం, కొత్తపల్లి ప్రసాద్, సిద్దాల రాము, చాప పంల్లేషం, పెంట నాగరాజు, రంగ నరేష్, చిగుళ్ల బీరప్ప, గొడుగు గణేష్, మ్యాక సిద్దులు తదితరులు పాల్గొన్నారు.



# గొర్రెల కాపరి కసరబోయిన స్వామి కుటుంబాన్ని ఆదుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

కుక్కల దాడిలో 40 గొర్రెలు చనిపోయిన కసరబోయిన స్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం(జీఎంపీఎస్) జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో కసరబోయిన స్వామికి చెందిన 40 గొర్రెలను తెల్లవారుజామును వీధి కుక్కలు వేటాడి చంపడం జరిగిందని జీఎంపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుర్కపల్లి మండల కేంద్రంలో వీధి కుక్కల దాడిలో 40 గొర్రె పిల్లలు చనిపోవడం చాలా బాధాకరమని, దీనివలన సుమారు మూడు లక్షల వరకు కసరబోయిన స్వామి కుటుంబానికి నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు విధి కుక్కల దాడిలో గొర్రెలు చనిపోతున్నాయని, మరోవైపు చిన్న పిల్లల పైన దాడులు చేస్తున్నాయని, అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని, వాటిని నివారించడంలో తగు చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విధి కుక్కలని నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, మాజీ వార్డు సభ్యుడు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, జీఎంపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు కసరబోయిన చంద్రయ్య, జిఎంపిఎస్ మండల కార్యదర్శి పిడుగు బాబు, పసుల సత్యనారాయణ, పిడుగు కిష్టయ్య, బింగి బాలయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల భద్రతకి పకడ్బందీ పోలీసింగ్ : డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ,మార్చి 12 ప్రభాతవార్త

ప్రజల భద్రతకి పకడ్బందీ పోలీసింగ్ నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అన్నారు. త్వరలో పార్లమెంట్ ఎన్నికల్లో జరగనున్న నేపధ్యంలో మంగళవారం పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఐటిబిపి బలగాలు చేపట్టిన కవాతులో అయన పాల్గొని మాట్లాడారు. హిందు ముస్లింలు తమ తమ పండుగలను ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల్లో ప్రజలకు స్వేచ్ఛగా ఓటువేసే చర్యల్లో భాగంగా పోలీస్‌భద్రత చర్యల గురించి తెలియపర్చేలా బంగారుగడ్డ, సీతారాంపురం, ప్రకాశ్‌నగర్, ఎన్ఎస్‌పి క్యాంపు తదితర కాలనీల్లో ఐటిబిపి బలగాల కవాతు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రజలు, మహిళలు పోలీస్ సేవలను గుర్తించి అత్యావసర సందర్భంలో తక్షణ సహాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు సుధాకర్, నాగార్జున, వీరబాబు, ఎస్ఐలు కృష్ణయ్య, రాంబాబు, శ్రీనునాయక్, రాజశేఖర్, విజయ్‌కుమార్, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# డా.బిఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

పెద్దవూర,మార్చి 12 ప్రభాతవార్త:



డా.బిఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను పెద్దవూర మండల కేంద్రంలో జాతీయ నాయకులు విగ్రహాల కూడలిలో ఉన్నటు వంటి సంఘం సంస్కర్త రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి 67వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దవూర జాతీయ నాయకులు విగ్రహాల నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షులు పులిమాల కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొంగరా వెంకటేశ్వర్లు, టీఎమార్పీఎస్ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఆరోవార్డు మెంబర్ ఊరె మదు, ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుమల దుర్గయ్య, చిలుముల తరిభిక్షం, రమావత్, చందు, రమావత్ జయరాం, పాపయ్యయాదవ్, నాయనకుంట రమావత్ బికోజి తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట ఉత్సవాలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రేణిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలో మంగళవారం సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట ముహూర్తపు ఉత్సవాలు సాంప్రదాయంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాయంకాలం అంకురారోపనతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ సభ్యులు కుంభాల శోభారాణి ఎల్లారెడ్డి, మాదిరెడ్డి కళావతి నాగిరెడ్డి, కూర కళ్యాణి బద్రీనాథ్, వట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి, శ్రీనివాసరావు, పుణ్య దంపతులు తదితరులు పాల్గొన్నారు. 13వ తేదీ బుధవారం సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రిత్విగ్వరణం, గురుపూజ, దీక్ష ధారణ, యజ్ఞ, నిర్వేగసర్వదేవతా ప్రార్ధన, చతుర్వేద స్వస్తి తీర్ధ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు చెప్పారు.

# మహిళా శక్తి సభకు బయలుదేరిన తుర్కపల్లి మండల మహిళలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళా శక్తి సమావేశానికి తుర్కపల్లి మండలం వాసాలమర్రి, మాదాపురం గ్రామాల నుండి 100 మంది మహిళా సంఘాల సభ్యులు మంగళవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా శక్తి సభలో వడ్డీలేని రుణాలు, రూ.5లక్షల బీమా పథకాలు ప్రారంభిస్తున్నట్లు అందుకోసం సభకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డిఆర్డిఏ ఏపీఎం యాదగిరి, సీసీలు పరశురాం, బాల నరసింహ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# ఆర్థిక స్వావలంభనే కాంగ్రెస్ లక్ష్యం

*నడిగూడెం, మార్చి12, ప్రభాతవార్త :*



తెలంగాణ మహిళ శక్తి పథకాన్ని హైద్రాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో మండలం నుంచి పెద్ద ఎత్తున మహిళలు మంగళవారం తరలి వెళ్ళారు. జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయి సంఘాల చైర్‌పర్సన్ జడ్పీటీసీ బాణాల కవితానాగరాజు ఆధ్వర్యంలో హైద్రాబాద్ వెళ్ళారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. తెలంగాణ మహిళా శక్తి శ్రీకార ఉద్దేశ్యం మహిళా స్వయంసహాయ సంఘాలకు వడ్డీలేని రుణాల పథకం, పునఃప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 63.86 లక్షల మహిళలకు రూ.5లక్షల జీవిత భీమా, మొదటి ఏడాది ఒక్కొక్క గ్రామసంఘానికి రూ.1కోటి చొప్పున 5వేల కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ


*నడిగూడెం, మార్చి12, ప్రభాతవార్త :*



మండలంలోని కాగిత రామచంద్రాపురం ఉన్నత పాఠశాలలో మంగళ వారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు షేక్ ఇమామ్‌సాహెబ్ మాట్లాడుతూ .. విద్యార్థులు ఉపాధ్యాయుల మార్గదర్శకంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. స్వపరిపాలన దినోత్సవం ద్వారా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఇబ్బందులు అవగతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, అజిమతుల్లా, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొల్లు పాపయ్య చౌదరి వర్ధంతి

*నడిగూడెం, మార్చి12, ప్రభాతవార్త :*



స్థానిక ఉన్నత పాఠశాల స్థలదాత కొల్లు పాపయ్యచౌదరి 68వ వర్ధంతిని మంగళవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాలపురం మాజీ సర్పంచ్ కొల్లు శత్రజ్ఞ మాట్లాడుతూ .. నడిగూడెంలో 10 ఎకరాల విస్తీర్ణంలో పాఠశాలను ఏర్పాటు చేసి ప్రజలు చదువుకోవడానికి అవకాశం కల్పించారని అన్నారు. ఎంతోమంది హై స్కూల్ విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. కొల్లు పాపయ్య చౌదరి ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొల్లు రామారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీ.వెంకటరెడ్డి, బాణాల నాగరాజు, గడ్డం మల్లేష్‌యాదవ్, దేవబత్తిని రమేష్‌ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

*నడిగూడెం, మార్చి12, ప్రభాతవార్త :*

నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డులో పేర్లను నమోదు చేయాలని భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మికుల యూనియన్ (సీఐటీయూ అనుబంధం) మండల అధ్యక్షుడు పల్లపు తిరుమలేష్ అన్నారు. మంగళవారం స్థానికంగా జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ప్రతి కార్మికుడికి గత ప్రభుత్వ హామీ మేరకు మోటార్ సైకిల్ ఇవ్వాలని, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వెల్ఫేర్ బోర్డులో కార్మికులకు పనిముట్ల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికులకే ఖర్చు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఉపేందర్, వీరబాబు, మహమూద్, ,శ్రీనివాస్, వెంకన్న, తిరుమలేష్, వీరస్వామి, మురళి, ప్రసాద్, సోమయ్య, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

*నడిగూడెం, మార్చి12, ప్రభాతవార్త :*



స్థానిక శ్రీసాయిపబ్లిక్ స్కూల్‌లో మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ సులోచన మాట్లాడుతూ .. 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలకడం సంతోషదాయకమన్నారు. విద్యార్థులు చేసిన పలు నృత్యాలు, ఆటలు ఆకట్టు కున్నాయి. వార్షిక పరీక్షలకు మంచిగా రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలని ప్రిన్సిపల్ సులోచన అన్నారు. విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి నిర్మూలన అందరి బాధ్యత

*నడిగూడెం, మార్చి12, ప్రభాతవార్త :*



డ్రగ్స్, గంజాయి నిర్మూలన అందరి బాధ్యత అని ఎస్సై అజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రమైన నడిగూడెంలో మంగళవారం యువకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత గంజాయికు బానిసలుగా మారి మంచి భవిష్యత్తును నష్టపరుచుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనపై ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరించారు. గంజాయి రవాణా జరిగితే సమాచారం అందజేయాలన్నారు. మాదక ద్రవ్యాలు, మానవ శరీర అవయవాలకు హాని కలిగిస్తున్నందున డ్రగ్స్‌ను తరిమేసేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనల అతిక్రమిస్తే చర్యలు : అంజిరెడ్డి

*మునగాల, ప్రభాతవార్త :*

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై అంజిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముద్దల చెరువు వద్ద మంగళవారం వాహనాలకు జరిమానాలు విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. జాతీయ రహదారిపై వాహనాలు నడుపుతున్న ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు. లేనిపక్షంలో జరిమానాలు తప్పవన్నారు. వాహనపత్రాలు, లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు.



# కోదాడ వార్త



# ప్రజల అవసరాలు తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

*అనంతగిరి ప్రభాతవార్త:*



అనంతగిరి మండల వ్యాప్తంగా గ్రామాలలో ఎటువంటి నీటి సమస్యలు లేకుండా ప్రజల అవసరాలకు, దాహం తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఆదేశాలతో ప్రతి గ్రామంలో మినరల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి బోర్లు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు అమీనాబాద్, పాతగోల్ తండా ఆవాస గ్రామం మీట్యాతండ, వసంతపురం ఆవాస గ్రామం తెల్లబండతండా, త్రిపురవరం గ్రామాలలో కేవలం కొద్ది రోజులలోపే పూర్తిస్థాయిలో బోర్లు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల్ మీరా,మండల యూత్ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపురంలో విషాదఛాయలు

*అనంతగిరి ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కృష్టాపురం గ్రామంలో విషాద ఛాయలు కల్ముకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కిష్టాపురం గ్రామం నుండి ప్రతిరోజు ఆటోలో పెనుగంచిప్రోలుకు మిరపకాయ కూలి నిమిత్తం కూలీలు వెళుతూ ఉంటారు. మంగళవారం దాట్ల నాగేశ్వరరావుకు చెందిన ఆటోలో కిష్టాపురం నుండి పెనుగంచిప్రోలుకు కూలి నిమిత్తం కూలీలు బయలుదేరగా నేలకొండపల్లి మండలం సుద్దేపల్లి రామచంద్రపురం మార్గ మధ్యంలో పంది అడ్డం రావడంతో తప్పించబోయిన ఆటో బోల్తా పడడంతో పెదపంగు పారవమ్మ అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవర్‌తో పాటు మరో ఆరుగురుకు గాయాలయ్యాయి. శస్త్రచికిత్స నిమిత్తం వీరిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కలెక్టర్ వెంకొరావు ఆదేశాల మేరకు ఎమ్మార్వో రవికుమార్ క్షతగాత్రులను పరిశీలించి నివేదికను సమర్పించారు.

# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

*మునగాల, ప్రభాతవార్త :*



ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపి కోరారు. మంగళవారం మునగాల మండలం ఆకుపాముల గ్రామంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమని ఉద్ఘాటించారు. ఈకార్యక్రమంలో రైతులు వెంకటరమయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ఉపాధి పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

*నార్కట్‌పల్లి, మార్చి 12 ప్రభాతవార్త*

ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు గత సంవత్సరం ఆరువారాల నుండి బిల్లులు రావడంలేదని, తక్షణమే ఉపాధి పెండింగ్ బిల్లులను చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవాం మండలంలోని మాంద్ర, తిరుమలగిరి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడుతూ కూలీలు ఎర్రటి ఎండలను సైతం లెక్కచేయకుండా ఉపాధి పనులు చేస్తే చేసిన పనికి ఆరువారాల నుండి బిల్లులు రాకపోవడం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళణ వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం కరువు తీవ్రంగా ఏర్పడడం మూలంగా వ్యవసాయంలో పని దినాలు తగ్గిపోయాయి అని తద్వారా వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలంటే ఉపాధి పనులు అన్ని గ్రామాల్లో వేగవంతంగా చేసి పనులు కల్పించి సకాలంలో బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.పనిచేసే సందర్భంగా వివిధ ప్రమాదాలకు గురైన కూలీలకు మెడికల్ బిల్లులను గత సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్నాయని మోడీ ప్రభుత్వం వీటిని ఎత్తేసిందని తిరిగి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్తంగా ఉపాధికి బడ్జెట్‌లో నిధుల కోత విధించడం మూలంగా పెండింగ్ బిల్లులు



పేరుకుపోయాయని తక్షణమే ఉపాధికి అధిక నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు, జిలాకల సాయ కార్యదర్శి చెరుకు పెద్దులు, మాంద్ర గ్రామ అధ్యక్షులు ఏర్పుల లింగస్వామి, కార్యదర్శి వంగాల బుచ్చమ్మ, తిరుమలగిరి గ్రామ అధ్యక్షుడు తోటకూరి జాలయ్య, కార్యదర్శి బెల్లి స్వప్న, నాయకులు బోడ అలివేలు, బెల్లి ఐలమ్మ, బొంగు సోమయ్య, మేడి సుగుణమ్మ, ఆల్‌దాస్ సుగుణమ్మ పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రమాదేవి ఎంపిక

*మర్రిగూడ, మార్చి 12, ప్రభాతవార్త:-*



మర్రిగూడ మండలం అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ తరపున మండల కేంద్రానికి చెందిన రమాదేవిని ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. ఐసిడిఎస్ చింతపల్లిలోని మర్రిగూడ మండలం కేంద్రం మహిశా దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎంపిక చేసి ఆమెను ఘనంగా సన్మానించి మేమంటూను బహూకరించారు.

## అంగన్వాడీ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఉపసంహరించుకోవాలి

*నల్గొండ అర్బన్, మార్చి12, ప్రభాతవార్త:-*



రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, బయోమెట్రిక్ విధానాన్ని పెట్టాలిన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.వీరారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యలయం ముందు అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పెద్ద సంఖ్యలో కదిలి వచ్చి మహా దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్టాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ కుటుంబ సర్వేలు చేయాలని బిఎల్ఓ డ్యూటీలు చేయాలని పలు రకాల ప్రభుత్వ పనులు అప్పజెప్పి స్కీములు ఉద్వేశం నెరవేర్చకుండా అనేక రకాల పనిభారం మోపుతున్నారని వారన్నారు. ఎండాకాలం వచ్చినందున ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా అంగన్వాడీ కేంద్రాలకు కూడా ఒక పూట బడి నిర్వహించాలని మే నెల పూర్తిగా నెల రోజులు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అంగన్వీడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి నాగమణి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు పిఎఫ్ వర్తింప చేయాలి

*నల్లగొండ అర్బన్, మార్చి 12, ప్రభాతవార్త:*



నల్లగొండ మున్సిపాలిటిలో గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న సుమరు 110 మంది కార్మికులకు వెంటనే పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపచేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. మంగళవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికి పీఎఫ్, ఈఎస్ఐ వర్తింప చేయకుండా కాలయాపన చేయడం సరైనది కాదని అన్నారు. తక్షణమే ఐదు సంవత్సరాల పిఎఫ్, ఈఎస్ఐ పెరిగిన వేతనాల ఏరియర్స్ 110 మంది కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పంచప్రాణాల అంశంపై యువ సంవాద్

*నార్కట్‌పల్లి, మార్చి 12 ప్రభాతవార్త*

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నేడు యువ సంవాద్ నిర్వహించనున్నట్లు కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి తెలిపారు.కేంద్ర ప్రభుత్వం యువజన సర్వీసులు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత దేశ పంచ ప్రాణాలుగా భావించే అభివృద్ధి చెందిన భారతదేశము యొక్క లక్ష్యాలు, వలస వాద భావజాల నిర్మూలన, ఐక్యత సంఘీభావం, పౌరులలో బాధ్యతల స్పృహ కల్పన వంటి అంశాలపై విద్యార్థులు చర్చించనున్నారు. విద్యార్థులు పైన పేర్కొన్న అంశాలపై విద్యార్థులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చనున్నారని తద్వారా పరస్పర అవగాహన మరియు వాక్పటిమను అందుకునే వీలుంటందని నిర్వాహకులు తెలిపారు.యువ సంవాద్



కార్యక్రమంలో భాగంగా నేడు వక్తృత్వం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా॥వగ్గు సైదులు, హరి పాల్గొన్నారు.

## ఘనంగా కాటం వెంకన్న జన్మదిన వేడుకలు

*చిట్యాల రూరల్, మార్చి 12, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటి మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు కాటం వెంకటేశం తన జన్మదినం సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మంగళవారం నకిరేకల్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను శాలువాతో సత్కరించి, కేక్‌ను కట్ చేయించి, మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్ గోపగోని నర్సింహ్మా, నాయకులు నూతి వెంకన్న, తెల్సూరి సైదులు, మడుగు నరేందర్, సాగర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీరేశం

*నార్కట్‌పల్లి, మార్చి 12 ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాలలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం సుడిగాలి పర్యటన నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.మండల కేంద్రంలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు, మండలంలోని చిన్న తుమ్మల గూడెం గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు, షాపల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా గ్రామస్థులు పాల్గొన్నారు.



## శంకర్ గౌడ్ కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం

*నకిరేకల్, మార్చి 12, ప్రభాతవార్త:-*



నకిరేకల్ మండలతం నడిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాజకొండ శంకర్ గౌడ్ అకాల మరణంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి దాన సంస్కారాలకు ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందజేసిన దైద రవీదర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, వారితోపాటు దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మన్, రంగు వీరయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకం పేదలందరికీ అందించాలి

..బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్‌కు వినతి

<u>చండూరు,12మార్చి,ప్రభాతవార్త:</u>

చండూరు పట్టణ బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం గృహజ్యోతి పథకం పేదలందరికీ అందేలా చేయాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్ వెంకట మణికరణ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహజ్యోతి పథకం కేవలం 25 శాతం మంది లబ్ది దారులకే వర్తించిందని, మిగతా పేద ప్రజలందరికీ గృహజ్యోతి పథకంలో లబ్ది చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిదంగా ప్రతి ఒక్క వార్డులో గృహజ్యోతికి కౌంటర్ ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడ ఆంజనేయులు,



రావిరాల శ్రీనివాసులు, తడకమల్ల శ్రీధర్, దూస గణేష్, ఇరిగి ఆంజనేయులు, చెరుపల్లి కృష్ణ, చిట్టిప్రోలు వెంకటేశం, గండు శ్రీకాంత్, కటికం నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కవితకు లేదు

– బీసీలపై బిఆర్ఎస్‌ది కపట ప్రేమ

–బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్

<u>మునుగోడు, మార్చి 12, ప్రభాతవార్త:-</u>

2014లో చేసిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు బయట పెట్టకుండా ఇండి, ఆ సర్వే వివరాలు బయట పెడితే బీసీల జనాభా ఎంత ఉన్నదో తెలుస్తుందని కుట్ర పూరితంగా వ్యవహరించి నేడు బీసీలపై ఎమ్ఎల్‌సి కల్వకుంట్ల కవిత కపట ప్రేమ చూపించడం దుర్మార్గం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండిచెర్వు వెంకన్న గౌడ్ అన్నారు. బీసీ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, బీసీ సంఘాల నాయకులుగా ఎన్నో సార్లు పూలే విగ్రహం పెట్టాలని వినతిపత్రాలు ఇచ్చిన కూడా పట్టించు కోలేదని, కనీసం బీసీ సంఘాల నాయకులని కలవడానికి ఇష్టపడని కేసీఆర్ అధికారంలో ఉండి కులగణన గురించి ఏనాడు ఆలోసించని బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు బీసీల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వర్ణించినట్లే ఉన్నదని విమర్శించారు. నేడు బీసీలకు న్యాయం కాంగ్రేస్ పార్టీతోనే జరుగుతుందని అన్నారు. ఎన్నికల మ్యనిఫెస్టోలో పెట్టిన విధముగా అసెంబ్లీలో బీసీ కులగణన తీర్మానం చేయడం జరిగిందని, కేంద్రంలో కాంగ్రేస్ ప్రభుత్వ వస్తే దేశ వ్యాప్తంగా కులగనన చేస్తాం అని 50 శాతం రాజకీయ రిజర్వేషన్ల సీలింగ్‌ని ఎత్తివేస్తామని ఇప్పటికే రాహుల్ గాంధీ ప్రకటించడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలకి



అడుగడుగున అన్యాయం జరిగిందని అన్నారు. కానీ నేడు కాంగ్రేస్ ప్రభుత్వంలో బీసీ కులగణన అసెంబ్లీ తీర్మానం చేయండం జరిగిందని, కులగణన జరిగిన తర్వాతనే బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశ్యంతోనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకుండా వాయిదా వేయడం జరిగిందని, కలగణన పూర్తి అయిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తామిన ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 3నెలలు కూడా దాటకముందే బీఆర్ఎస్ నాయకులు విషం చిమ్ముతున్నారని అన్నారు. బీసీలకి కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని, రేపటి పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరటి మల్లేష్ యాదవ్, గిరి శివ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో ఎల్‌వోసి చెక్కు అందజేత

<u>మునుగోడు, మార్చి 12, ప్రభాతవార్త:-</u>

మండల పరిధిలోని సింగారం గ్రామానికి చెందిన మునగాల సత్తయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని సంప్రదించగా వెంటనే ఆయన స్పందించి నిమ్స్ హాస్పిటల్‌లో మెరుగైన వైద్య చికిత్స పొందేందుకు 2,50,000 రూపాయల ఎల్‌వోసి చెక్కు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా తమను ఆదుకున్న ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డికి , అదేవిధంగా సహకరించిన కాంగ్రెస్ నాయకులకు సత్తయ్యతో పాటు కుటుంబీకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



సినియర్ జర్నలిస్ట్ పోగుల ప్రకాష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిఆర్ఎస్ ఖాళీ అనటం కరెక్ట్ కాదు

– చెరుకు లింగం గౌడ్

<u>మర్రిగూడ, మార్చి 12, ప్రభాతవార్త</u>



తెలంగాణలో బిఆర్ఎస్ ఖాళీ అనటం కరెక్ట్ కాదు అని చెరుకు లింగం గౌడ్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ బిఅర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పోతున్నారంటూ జక్కిలి ఐలయ్య యాదవ్ అబద్ధపు మాటలు చెబుతూ పబ్బం గడుపుతున్నారంటూ వారు విమర్శించారు. టిడిపి పార్టీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతూ ప్రెస్ మీట్‌లు పెట్టడం సరికాదు అని వారు హెచ్చరించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మెటిరియల్స్ అందజేత

<u>మునుగోడు, మార్చి 12, ప్రభాతవార్త:-</u>

జిల్లా పరిషత్ పాఠశాల మునుగోడులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పదివేల రూపాయలు విలువ చేసే పరీక్షా మెటిరియల్స్ మంగళవారం అందజేశారు. అదేవిధంగా విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలపైన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎల్.వి.కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు కె.వి ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.







## పోషణ్ పక్వాడ కార్యక్రమం

<u>చండూరు రూరల్,12మార్చి,ప్రభాతవార్త:</u>



చండూరు మండలం కస్తాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, శివేషల ఆధ్వర్యంలో చిరుధాన్యాలు, స్థానిక ఆహార పదార్థాలతో తయారు చేసిన వంటకాలపై అవగాహన కల్పించారు. అదనపు పోషకాహారం, గృహ సందర్శన, పరిశుభ్రత, పసి పిల్లలకు తల్లిపాలు ఇచ్చేటప్పుడు పాటించాల్సి సరైన పద్ధతుల గురించి, గర్భిణిల కోసం ఏఎన్‌సి పరీక్షలపై అవగాహన కల్పించడం గురించి, పోషకాలు అందించడంలో అంగన్వాడీ పిల్లలతో ప్రదర్శన చేయించారు. పోషకాలతో కూడిన ఆహార వంటకాలను తయారు చేసి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఏఈవో శ్రీలేఖ, పోషణ్ అభియాన్ సతీష్, అంగన్వాడీ పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీలు, మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కరపత్రం అందజేత

<u>చండూరు,12మార్చి,ప్రభాతవార్త:</u>



చండూరు మున్సిపాలిటీలో జరిగే మార్కండేశ్వర స్వామి జాతరకు హాజరు కావాలని కోరుతూ పద్మశాలి సంఘం నేతలు మంగళవారం జాతర కర పత్రాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి అందజేశారు. కరపత్రం అందించిన వారిలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య, పున్న ధర్మేంద్ర, పులిపాటి ప్రసన్న, జూలూరి ఆంజనేయులు, జూలూరి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## అమిత్‌షా సభకు తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు

<u>చండూరు,12మార్చి,ప్రభాతవార్త:</u>



నేడు హైద్రాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే అమిత్‌షా సభకు చండూరు పట్టణ మున్సిపాలిటీ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి వెళ్లినవారిలో పట్టణ బిజెపి అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్, రావిరాల శ్రీనివాసులు, తడకమల్ల శ్రీధర్, దుస్స గణేష్, కటికం నగేష్, తదితరులు ఉన్నారు.

### ప్రభాతవార్త ఎఫెక్ట్

## స్పందించారు.... సైడ్ బర్మ్ వేశారు

### ప్రభాతవార్త కథనానికి స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు

*చిట్యాల రూరల్, మార్చి 12, ప్రభాతవార్త:*

మునుగోడు మండలంలోని ఇప్పర్తి నుండి వయా చిట్యాల మండలంలోని పలు గ్రామాల మీదుగా రామన్నపేట మండల కేంద్రం వరకు వెళ్ళే రహదారిపై ప్రమాదాల నివారణ చర్యలకు ఆర్ అండ్ బి అధికారులు ఉపక్రమించింది. రూ. కోట్లు వెచ్చించి గుత్తేదారు రహదారికి బీటి పునరుద్ధరణ పనులు చేపట్టి నెలలు గడుస్తున్నా సైడ్ బర్మ్ వేయకపోవడంతో రహదారి ఎత్తు పెరగడంతో ఆరోడ్డుపై ప్రయాణించే వాహనాలు ఎదురెదురుగా వెళ్ళడానికి దారిలేక తప్పని పరిస్థితుల్లో రోడ్డు కిందకు దిగే క్రమంలో ద్విచక్ర వాహనదారులు పలువురు ప్రమాదాలకు గురవుతున్న





నేపథ్యంలో వార్త దినపత్రికలో ఫిబ్రవరి నెల 11వ తేదిన ఆదివారం తారు వేసి... సైడ్‌బర్మ్ మరిచారు అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి మంగళవారం రహదారికి ఇరువైపులా సైడ్‌బర్మ్‌లకు మట్టిపోసి చదునుచేయించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టారు.

## గ్రామాల అభివృద్ధే ధ్యేయం : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





*కేతేపల్లి, మార్చి 12, ప్రభాతవార్త:*

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం కేతేపల్లి మండలంలో రూ. 80లక్షల వ్యయంతో వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టారు. కాసనగోడు గ్రామంలో రూ. 5లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు, గుడివాడ గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో, కొర్లపాహడ్ గ్రామంలో రూ. 10లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కేతేపల్లి మండల కేంద్రంలో రూ. 30లక్షల వ్యయంతో నిర్మించనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చీకటిగూడెంలో 5లక్షలు, ఉప్పలపహాడ్ రూ.5లక్షలు, కొప్పోలు గ్రామంలో రూ. 10లక్షలు, ఇనుపాముల గ్రామంలో రూ. 10లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల యంపిపి పెరుమాళ్ళ శేఖర్, అదికారులు, మండల పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్, మాజీ యంపిపి గుత్తా మంజూల మాధవ్‌రెడ్డి, మట్టె సల్మాన్, బి. జాన్‌రెడ్డి, జె. ముత్తమ్మ, యం. నవీన్‌రెడ్డి, ఆయా గ్రామాల్ల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

*చిట్యాల, మార్చి 12, ప్రభాతవార్త:*

విద్యార్థులు ఏకగ్రతతో చదివి నూరుశాతం ఫలితాలు సాదించాలని మండల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు, భవిష్యత్తు పుస్తకాలను పంపిణీ చేశారు. సేవా కార్యక్రమం చేస్తున్న మేడి హరికృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నర్సింహ్మా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్, కౌన్సిలర్లు కోనేటి కృష్ణయ్య, రెముడాల



లింగస్వామి, బెల్లి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, ఎస్‌కె ఇబ్రహీం, నర్ర బిక్షం రెడ్డి, రెముడాల మధు, జిట్టా చంద్రకాంత్, ఫీట్ల దుర్గ, ఉపాధ్యాయుతు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల, మార్చి 12, ప్రభాతవార్త:*



మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో జెడ్పి ఉన్నత పాఠశాలలో పార్ట్‌టైమ్ పిఈటిగా పని చేస్తు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రోజారాణి కుటుంబానికి మండలంలోని ఉపాధ్యాయులు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేశారు. మండలం జిల్లలోని సహ ఉద్యోగులు అందించిన రూ.71వేలు మండల విద్యాధికారి కూకుంట్ల నరసింహ, రోజారాణి కుమారుడు నాగ ఫణీంద్రకు అందజేశారు. ఈ కార్యమంలో జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కె.కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు బాదం బిక్షపతి, కె. సుధాకర్‌రెడ్డి, ఎం.వరలక్ష్మి, సరిత, జయకాంత్, ప్రవళిక, జాన్, తిరుమలమ్మ, శ్రీను, శ్రీలత, గీత, బి. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి చెరుపల్లి పరామర్శ

*చిట్యాల రూరల్, మార్చి 12, ప్రభాతవార్త:*



సిపిఎం జిల్లా కమిటి సభ్యులు అవిశెట్టి శంకరయ్య మేనమామ చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన మెండె మల్లయ్య ఇటీవల మృతి చెందాడు. మంగళవారం సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆ గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్ళి మల్లయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను, బంధువులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఆపార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు నారీ ఐలయ్య, జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, బొజ్జ చిన్నవెంకులు, మండల నాయకులు కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహ్మా తదితరులు ఉన్నారు.




## బిఆర్‌ఎస్ పార్టీ వారిని కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దు

*చిట్యాల, మార్చి 12, ప్రభాతవార్త:*



బిఆర్‌ఎస్ పార్టీ అధికారం కోల్పోగానే జీర్ణించుకోలేని కొంతమంది ప్రజా ప్రతినిధులు, నాయకులు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, వారిని పార్టీలో చేర్చుకోవద్దని యువజన కాంగ్రెస్ నాయకులు జిట్టా భిక్షం పార్టీ పెద్దలను కోరారు. పార్టీని కాపాడుకుంటూ కష్టకాలంలో సైతం పార్టీలో కొనసాగిన వారికి కొత్తగా చేరిక వలన అన్యాయం జరుగు తుందన్నారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు పని చేసిన వారిని ఎలా పార్టీలోకి తీసుకుంటారని ప్రశ్నించారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు

*కేతేపల్లి, మార్చి 12, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకము ఎన్నో సంవత్సరాల నుండి మనకు ఆర్యవైశ్య కార్పొరేషన్ కావాలని పోరాటాలు చేసినా కానీ గత ప్రభుత్వాలు మనకు ఇవ్వలేదు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం ఆర్యవైశ్యుల మనోభావాలను కాపాడడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, కార్పొరేషన్ సాధించడంలో ముఖ్యపాత్ర వహించిన ఆర్యవైశ్య కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పలువురికి ఎమ్మెల్యే పరామర్శ

*నార్కట్‌పల్లి, మార్చి 12 ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన మాజి వార్డు సభ్యులు సోమనబోయిన యాదయ్య, సురేష్‌లు ఇటీవలి ప్రమావశాత్తు గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తసుకుంటున్నారు. మంగళవారం స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్యతో కలిసి వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. పార్టీకి చెందిన ప్రతి నాయకుడు కార్యకర్త అందరూ తమ కుటుంబ సభ్యులేనని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజి ఎంపిపి పబ్బతిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, సట్టు సత్తయ్య, బొడిగె నర్సింహ్మా, చిరుమర్తి ధర్మయ్య, నల్లబోతు సత్తయ్య, బొడిగె స్వామి, వెల్లెంల గోపాల్ రెడ్డి, చెరుపల్లి రఘుపతి, చిరుమర్తి నర్సింహ్మా, ఎండి.మునవ్వర్, కాసం అశోక్, మైల యాదయ్య, విశ్వనాధుల గణేష్, సోమనబోయిన లక్ష్మణ్, రాజురెడ్డి, సోమన బోయిన రాజు, మధు, జాఫర్, రాయల లింగం తదితరులు పాల్గొన్నారు.




## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి




### వివిధ సెక్టార్లలో సబ్సిడీ మంజూరు

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

**ప్రభాతవార్త, సూర్యాపేట:** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ఎక్కువ ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన టీఎస్ఐ పాస్ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సి, ఎస్టీ ఔత్సాహికక పారిశ్రామిక వేత్తలకు సర్వీస్ సెక్టర్లలో సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. విశ్వకర్మ యోజనపై ప్రజల్లో అవగాహన కల్పించాలి జిల్లాలో విశ్వకర్మ యోజన పథకం అమలులో రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ పథకంపై ప్రజల్లో ఎక్కువ అవగాహన కల్పించాలని, ఏ కులస్తులైన చేతివృత్తుల్లో కొనసాగుతున్న వారు అర్హులని అన్నారు. ఈ సమావేశంలో జిఎం పరిశ్రమల శాఖ టీ.సీతారాం, ఎల్డీఎం బాపూజీ, ఆర్‌టిఓ సురేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.33 కోట్లతో చేపట్టనున్న బెట్టెతండా లిఫ్ట్‌కు శంకుస్థాపన

### – హాజరుకానున్న మంత్రులు ఉత్తమ్, పొంగులేటి

### – బహిరంగ సభకు స్థల పరిశీలన చేసిన కాంగ్రెస్ నేతలు, అధికారులు



**పాలకవీడు మార్చి 12 ప్రభాతవార్త :** గిరిజన రైతుల చిరకాలవాంఛ నెరవేరనుంది. జిల్లా మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చినహామీ మేరకు పాలకవీడు మండలం బెట్టెతండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ముహుర్తం కుదిరింది. రూ.33.83 కోట్ల వ్యయంతో నిర్మించనున్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని జిల్లా నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవిన్యూ మరియు హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఈనెల 14న శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో సాయంత్రం 4గంటలకు శంకుస్థాపన అనంతరం రైతులను ఉద్దేశించి నిర్వహించే బహిరంగ సభకు జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతీలాల్‌నాయక్, ఇరిగేషన్ డీఈ అమరేందర్‌రెడ్డిలు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాలోతు మోతీలాల్‌నాయక్ మాట్లాడుతూ బెట్టెతండా లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం పూర్తయితే ఈ లిఫ్ట్‌పరిధిలో బెట్టెతండా, సజ్జాపురం, పాడియాతండా, కోమటికుంట పరిధిలోని కొంత భూములు మొత్తంగా 2,041 ఎకరాలు సాగులోకి వస్తుందన్నారు. రైతులకు మేలు చేసే ఈ బృహత్తర కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు బడావత్ నగేష్, హాతీరాం, శ్రీను, వినోద్, నాని, కిషన్, భంగి, బుల్లు, మంగ్యా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత శోభిల్లేలా నిర్మిస్తున్న శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయం





### – ముమ్మరంగా కొనసాగుతున్న ఆలయ నిర్మాణ పనులు

### – సిమెంట్, స్టీల్ లేకుండా నల్ల గ్రానైట్‌తో ప్రాచీన దేవాలయంలా రూపుదిద్దుతున్న వైనం

### – రూ.కోటి వ్యయంతో నిర్మిస్తు త్వరలో పూర్తికానున్న శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయం

**మఠంపల్లి మార్చి 11 ప్రభాతవార్త :** మఠంపల్లి మండలకేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రూ.కోటి వ్యయంతో గౌడ్‌ల ఆరాధ్యదైవం శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ పనులు ముమ్మరం గా కొనసాగుతున్నాయి. సుమారు 1950 చ. గజాల సువిశాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ దేవాలయం పూర్తిగా నలుపు గ్రానైట్ రాళ్లను వాడుతూ ఎక్కడ సిమెంట్ వినియోగించకుండా పురాతన ఆలయం మాదిరిగా కేవలం రాయి నిర్మాణంతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా దేవాలయాన్ని సర్వసుందరంగా నిర్మిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కోటప్పకొండ నుండి ప్రత్యేకంగా బ్లాక్ గ్రానైట్ రాయి తీసుకు వచ్చి దేవాలయ నిర్మాణ కమిటి గుడి నిర్మాణం చేస్తున్నారు. రాయలసీమలోని ఆళ్లగడ్డకు చెందిన శిల్పులు గుడి నిర్మాణాన్ని అత్యంత సుందరంగా శిల్పకళ ఉట్టిపడేలా భక్తులు నచ్చే విధంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ శిల్పులు వివిధ దేవతామూర్తుల విగ్రహాలను ఇక్కడే వివిధ భంగిమలలో అందంగా చెక్కుతున్నారు. వందల సంవత్సరాలు అయినా ఆలయం చెక్కు చెదరకుండా ఉండేలా సిమెంట్‌తో నిర్మాణం చేస్తే ఆలయం ఎంత అందంగా ఉంటుందో ఇలా చేస్తే అంతకు పదిరెట్లు అందంగా ఉంటుందని శిల్పులు చెపుతున్నారు. ఇప్పటి వరకు గర్భగుడి, ఆలయ మండపం పనులు పూర్తయ్యాయని, గర్భగుడికి శిఖరం, మండపానికి సాలారం పనులు పూర్తి కావలసి ఉందన్నారు. గుడి నిర్మాణం పూర్తయితే ఎంతో అందంగా ఆకర్షణీయంగా ఉండి భక్తులకు వీనుల విందుగా కనపడుతుందని తెలిపారు. దేవతామూర్తుల శిల్పాలు చెక్కే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకొని ఆలయాన్ని అద్భుతంగా నిర్మిం చేందుకు శ్రమిస్తున్నట్లు శిల్పులు పేర్కొన్నారు. అలాగే ఇదే స్థలంలో గుడి నిర్మాణంతోపాటు గౌడ కమ్యూనిటీ హాల్, కార్యాలయ గదుల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న ఈ పనులకు ఇప్పటి వరకు దాతల సహకారంతో రూ.60 లక్షలు వ్యయం చేసినట్లు నిర్వాహకులు చెపుతున్నారు. ఎక్కడ లేని విధంగా నల్ల గ్రానైట్‌తో శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయంను అందంగా తీర్చిదిద్దుతున్నామని, ఈ నిర్మాణాలు పూర్తయితే ఈ ప్రాంతం గౌడ ఆధ్యాత్మిక కేంద్రంగా మంచిగా అభివృద్ధి చెందుతందని పలువురు భక్తులు అభిప్రాయపడుతున్నారు. ఆలయ కమిటి చైర్మన్ వల్లపుదాసు మహేష్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహాయ సహకారాలతో త్వరలోనే గుడి నిర్మాణంను పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. ఆలయ కోశాధికారి కాందార్‌పల్లి వెంకన్నగౌడ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రజలు, గౌడ బాంధవుల సహాయ సహకారాలతో గుడి నిర్మాణ పనులు త్వరతగతిన నడుస్తున్నాయని, గుడి నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నిర్మాణం విషయంలో అన్ని హంగులతో ఆలయం, దేవతామూర్తులను అందంగా ఉండేవిధంగా ఎక్కడ రాజీపడకుండా నిర్మిస్తూ అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

# గ్రామాల సమగ్రాభివృద్దే లక్ష్యం : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



**బీబీనగర్, మార్చి 12 ప్రభాతవార్త :** జుగ్రామాల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకిర్యాల, రాఘవాపురం, బ్రాహ్మణపల్లి, చిన్నరావులపల్లి, జంపల్లి, ఎర్రబెట్టితండా, బీబీనగర్, గూడూరు, నెమురగొమ్ముల, జియాపల్లి, జమీలాపేట, రాయరావుపేట గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అభయ హస్తం ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. త్వరలోనే సిఎం రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో మిగతా గ్యారంటీలను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. నియోజవకర్గంలో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మహిళల అభివృద్ధికి పాటుపడే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. మహిళా శక్తి పథకాన్ని సిఎం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సాగునీరు, తాగునీటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామన్నారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనలో ఎలాంటి జాప్యం చేయకుండా పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎఈ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పంజాల రాంమాంజనేయులుగౌడ్, జిల్లా నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్,గడ్డం బాల్‌రెడ్డి, సందిగారి బస్వయ్య, చెరుకు అచ్చయ్యగౌడ్, కాసుల ఆంజనేయులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, కొలను సత్యమణి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, గండు బసవయ్య, శ్రీనివాస్‌రెడ్డి, బండారు ఆగమయ్యగౌడ్, కృష్ణ, పంజాల వెంకటేశం, టంటం జహాంగీర్, కడెం రాజేష్‌బాబు, వీరు నాయక్, సతీష్, రాజేందర్, రాజేశ్వర్, గోపి నాయక్, వాసుదేవరెడ్డి, ప్రవీణ్, దండెం ప్రభాకర్, నిఖిల్‌రెడ్డి, రాములు, కొలిచెల్మె శ్యామ్, మన్నె రాజేశ్వర్, బింగి శ్రీనివాస్, ఆముదాల శ్రీకాంత్ తదితరులున్నారు.



# పేద ప్రజల హక్కులను హరించివేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

: టిడిపి నేత జక్కలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 12 ప్రభాతవార్త

ధరణి పేరుతో కేసిఆర్ ప్రభుత్వం భారీ భూ కుంభకోణాలకు పాల్పడిందని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో నచ్చితే నజరానా, లేకపోతే జరిమానా లాగా కేసిఆర్ ప్రభుత్వం పదేళ్ల పాలన సాగిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ ఆరోపించారు. నారాయణపురంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ధరణిలో ఉన్న లోపంతో ఎంతో మంది పట్టాదారులు భూములు కోల్పోయారని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన అసైన్మెంట్, భూదానం, అటవీ భూములను బిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త పాసు పుస్తకాలను నిలుపుదల చేసి పేదల హక్కులను హరించిందన్నారు. పార్ట్ బిలో 18 లక్షల పైగా ఎకరాలు భూములను పెట్టి రైతులను ఇబ్బంది పెట్టిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల అనంతరం తెలంగాణలో బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయమన్నారు. గతంలో టిడిఎల్‌పిని



బిఆర్ఎస్‌లో విలీనం చేసుకున్నాడని, నాటి పాపాలే నేడు బిఆర్ఎస్ లేకుండా పోతుందన్నారు. ఈ కార క్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్, ముత్యాల విజయ్‌కుమార్, శ్రీపతి రాంరెడ్డి, వలిగొండ మాదవ్, సామ రాంరెడ్డి, బొంగు జంగయ్య, ఏర్పుల వెంకటయ్య, పగిళ్ల రవీందర్ తదితరులున్నారు.

# విజయ సంకల్ప సమ్మేళనం సభకు బయలుదేరిన బిజెపి బూతు ఏజెంట్లు

గుర్రంపోడ్, మార్చి 12, ప్రభాతవార్త:



హైద్రాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తెలంగాణ పర్యటనలో భాగంగా బూతు స్థాయి అధ్యక్షులు గుర్రంపోడ్ మండలం బిజెపి అధ్యక్షులు మామిడి వినోద్ సమక్షంలో వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ మోడీ పరిపాలనలో భారతదేశం ఎంతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు బిజెపి పార్టీకి ఆకర్షితులు అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు హాజరు కావడం జరిగింది.

# సమయం కాకముందే పాఠశాలలకు తాళం వేసిన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలిః ఎస్ఎఫ్ఐ

హాలియా, ప్రభాతవార్త. మార్చి 12:

దామరచర్ల మండలం తిమ్మాపురం, పుట్టలగడ్డ ప్రభుత్వ పాఠశాలలో సమయం కాకముందే 3 గంటలకే పాఠశాలలకు తాళం వేసిన ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ డిమాండ్ చేశారు. దామరచర్ల మండలంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఇద్దరు మాత్రమే ఉన్న కావాలని ఇద్దరు ఉపాధ్యాయులు ఇక్కడ షిఫ్ట్ల వారిగా ఉపాధ్యాయులు స్కూల్‌కి రావడం జరుగుతుందన్నారు. పెద్దతండా ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు ఉన్నా ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులు వారంలో ఒక రోజు వచ్చి సంతకాలు పెట్టుకొని పోయి ఉపాధ్యాయ వృత్తికే మచ్చతెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఉపాధ్యాయులను సస్పెండ్ చేసి పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందుకు పోయే విధంగా కృషి చేయాలని కోరారు. అయన వెంట డివిజన్ కార్యదర్శులు జగదీస్, కోరే రమేష్, చందు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

నాగార్జునసాగర్, మార్చి 12, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని మూడవ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నాడు అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు అక్షరభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనితో పాటుగా అంగన్వాడీ కేంద్ర పరిధిలోని మహిళలకు పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలు, వాటి వినియోగం తద్వారా లభించే పోషక విలువల గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్య్ర కమంలో అంగన్వాడీ సూపర్వైజర్ గౌసియా బేగం, అంగన్వాడీ టీచర్ ఉమాదేవి, ఆయా ఆశ, గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# జనార్ధన్‌రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

బీబీనగర్, మార్చి 12 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం పాల్వాయిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్వాయి జనార్ధన్‌రెడ్డి అనారోగ్యంతో మరణించారు. మంగళవారం జరిగిన అంత్యక్రియలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ఆయన పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, సందిగారి బసవయ్య, చెరుకు అచ్చయ్యగౌడ్, సుర్కంటి సత్తిరెడ్డి, గోళి నరేందర్‌రెడ్డి, గడ్డం బాలక్రిష్ణ, పంజాల వెంకటేశం, బద్దం వాసుదేవరెడ్డి, రాములు నాయక్ తదితరులున్నారు.

# పర్యావరణ అధ్యయనంపై సాగర్‌లో నేచర్ క్యాంపు

హాలియా, ప్రభాతవార్త. మార్చి 12:




జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో పదు పాఠశాలల నుంచి ఎంపిక చేసిన 50 ఒది విద్యార్థులను ఈనెల 12 నుంచి 14 వరకు పర్యావరణ అధ్యయనంపై నాగార్జునసాగర్‌లో నేచర్ క్యాంపును ఏర్పాటు చేశారు. అందులో భాగంగా అనుముల మండలం నుంచి జెడ్‌పిహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల నుంచి నేచర్ క్యాంపుకు విద్యార్థులు తరలివెల్లారు. ఈక్యాంపులో అటవీ శాఖ అధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించనున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ జి.కుర్మారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి, జీవీ రామకృష్ణ, చింతల వెంకటేశ్వర్లు, జి.సూర్యకాంతం, ఎల్.హేమలత, వాణి, జ్యోతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సదస్సు హాజరైన నందికొండ ఉద్యమకారులు

నాగార్జునసాగర్, మార్చి 12, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారులు హైద్రాబాదులోని బాగ్‌లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్‌ను మంగళవారం కలిశారు. వీరి ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల సదస్సుకు హాజరైనారు. నందికొండ మున్సిపాలిటీ ఉద్యమకారులు కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జీ, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చినటువంటి 250 గజాల స్థలాన్ని మరియు నెలకు రూ. 25వేలు ఫించన్లు ఉద్యమకారులకు ఆరోగ్య కార్డును అమలు చేసి ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభావత్ చంద్రమౌళి నాయక్, గుజ్జుల కొండలు, జానకిరెడ్డి, చాంద్‌పాషా, మధు, శివ నాగులు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 12 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలంలోని గుడిమల్కాపురం గ్రామ పంచాయతీలో ఎన్ఆర్ ఇజిఎస్ నిధులు రూ.10 లక్షలతో చేపట్టిన సిసిర ఒడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ, స్పెషల్ ఆఫీసర్ గీతా మాధురి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుగుల బాలక్రిష్ణ, ముద్దంగుల నర్సింహా, ఉప్పల లింగస్వామి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏపూరి సతీష్, మాజీ సర్పంచులు మల్లేపల్లి సునిత ప్రముఖ్‌రెడ్డి, మన్నె పుష్పలత, కొనరెడ్డి నర్సింహా, సుగుణమ్మ, ఇంద్రసేనారెడ్డి, కుక్కల నర్సింహా, అంతటి ధన్‌రాజ్, కిషన్ నాయక్, సిద్దగోని శ్రీను, పంచాయతీ కార్యదర్శి సువర్ణ, ఉప్పల నాగరాజు, సందీప్, పాషా తదితరులున్నారు.

# దాడి చేసిన వ్యక్తి అరెస్టు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 12 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలంలో వాంకుడతు రవి తన తల్లి బానోతు ధర్మకి వ్యవసాయ పొలం వద్ద ఈ నెల 8వ తేదీన గొర్రెల మేపకంలో గొడవ జరిగింది. జరిగిన గొడవను రవి తల్లి తెలుపగా ఇంట్లో ఉన్న గొడ్డలిని తీసుకుని బానోతు ధర్మను కొట్టడానికి ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో ధర్మ తన భర్తతో కలసి మోటార్ సైకిల్‌పై ఇంటికి వస్తుండగా రవి తెప్పుకున్న గొడ్డలి కామతో దాడి చేసి గాయపర్చాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రవిని అదుపులోకి తీసుకుని కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవద్దంటూ, నిరాహారదీక్ష..ర్యాలీ

*మిర్యాలగూడ, మార్చి 12 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్న ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవద్దంటూ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బంటు రమేష్ అధ్వర్యంలో మంగళవారం పార్టీ కార్యాలయంలోని రాజీవ్‌భవన్ వద్ద నిరాహారదీక్ష చేపట్టారు. ముందుగా హనుమాన్‌పేట ఫ్లైఓవర్ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీదుగా రాజీవ్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో శిబిరం ఏర్పాటు చేసి నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేలు, ఎంపిలుగా, సర్పంచులు, ఎంపిటిసిలుగా గెలుపొందిన వారు పార్టీకి నమ్మకద్రోహం చేసి అధికార దాహంతో బిఆర్ఎస్ఎస్ పార్టీలో చేరన్నారు. అప్పై దశాబ్దకాలంగా కార్యకర్తలపై పలు రకాల వేధింపులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని, అక్రమ కేసులు పెట్టి హింసించారని అవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అన్ని రకాల కుయుక్తులు చేస్తున్నారని, ఈ చర్యలను నియోజకవర్గ కాంగ్రెస్



కార్యకర్తలంతా తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దంటూ అల్టిమేటం జారీ చేయాలని, అప్పటి వరకు నిరాహారదీక్ష విరమించబోనన్నారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, సైదిరెడ్డి, పోలగాని వెంకటేష్‌గౌడ్, వెంకన్న, వీరయ్య, నగేష్, సుధాకర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పద్మ, లక్ష్మమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బీకార్ మల్లేష్

*మిర్యాలగూడ, మార్చి 12 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు అధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డిలు మాట్లాడుతూ కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత అరు ఏడు నెలలుగా జీతాలు రాక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే పెండింగ్ జీతాలు విడుదల చేయాలన్నారు. గ్రామపంచాయతీలో కార్మికులను పెంచి తమ వేతనంలో కోత విధిస్తున్నారని ఆరోపించారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ప్రమాదం జరిగినప్పుడు రూ.10లక్షల నష్టపరిహారం అందించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం



కల్పించాలన్నారు. కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వారి వెంట సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, దయానంద్‌లున్నారు.

# ప్రత్యేక పూజలు..అన్నదానం

*కోదాడటౌన్, మార్చి 12 ప్రభాతవార్త*



స్థానిక అభయఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అలయ కమిటి అన్నదాన నిర్వాహకుల అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి అలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అలయ కమిటి చైర్మన్ జూపూడి అంజయ్య, కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అక్రమాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

*మిర్యాలగూడ, మార్చి 12 ప్రభాతవార్త*

మిర్యాలగూడ బిసి బాలికల గురుకుల పాఠశాలలో జరిగే అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంటూ మంగళవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటి అధ్వర్యంలో పాఠశాల ఎదుట అందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్రా సైదానాయక్ మాట్లాడుతూ బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, అర్‌సిఓలు ఉన్నతాధికారుల అదేశాలు లేకుండా ల్యాబ్ అసిస్టెంట్, స్వీపర్ పోస్టులను భర్తీ చేశారని ఆరోపించారు. అడ్మిషన్ల సమయంలో విద్యార్థుల కుటుంబ సభ్యుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వీటిన్నిటిపై జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే విచారణ చేయాలని డిమాండ్‌చేశారు. అయన వెంట డివిజన్ అధ్యక్షుడు జగన్, సుమాన్, అఖిల్, నగేష్, తరుణ్, సిపాయిలున్నారు.




# మస్జీద్‌లో ప్రత్యేక పార్థనలు చేసిన

*మిర్యాలగూడ, మార్చి 12 ప్రభాతవార్త*



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర, సోదరీమణులకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున పట్టణంలోని సీతారాంపురంలో గల మస్జిద్-ఎ-అరాఫత్(చిన్నమస్జిద్)లో ఫజర్ నమాజ్ ప్రార్థనలను ముస్లిం సోదరులు, కౌన్సిలర్ జానీ, కాంగ్రెస్ నాయకుడు మోయిజ్, మత పెద్దలు, మస్జిద్ కమిటి, పట్టణానికి చెందిన పుర ప్రముఖులు, కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే చేశారు. ఈ సందర్భంగా మస్జిద్‌కమిటి అధ్యక్షులు హఫీజ్‌యుద్దీన్‌పాషా, కార్యదర్శి మహబూబ్‌అలీ(బాబా), హజ్ సొసైటి మిర్యాలగూడ డివిజన్ జనరల్ సెక్రటరి ఎండి అర్షద్‌ఖాన్, ముస్లిం మత పెద్దలు, ఖలీల్‌దాబా యాజమాని ఎండి ముర్తుజాతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత పెద్ద ముఫ్తిఇమ్రాన్, అబ్దుల్‌అలాం, రిటైర్డ్ ఎస్ఐ గౌస్, కుర్బాన్‌అలీ, సమద్, కాంగ్రెస్ నాయకులు అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కుంభం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి మండలం హనుమాపురం గ్రామానికి చెందిన హనుమ గంటి సత్తయ్య రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వెన్నెముక ప్రాబ్లంతో బాధపడుతున్నాడని ఆపరేషన్ చేయాలని, రూ.మూడునరర లక్షల వరకు అవవుతుందని డాక్టర్లు తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యేను సంప్రదించగా సీఎంఆర్ఎఫ్ కింద అత్యవసర చికిత్స కోసం రూ.2,50,000 ఎల్వోసీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

## మూసా అలీఖాన్‌కు ఆత్మీయ సన్మానం

*మిర్యాలగూడ, మార్చి 12 ప్రభాతవార్త*



పేద కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని మిర్యాలగూడ సినీ కళాకారుడు మూసా అలీఖాన్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌కి చెందిన అర్కే కళా ఫౌండేషన్ మూసాని గౌరవ అతిథిగా అహ్వానించి సన్మానించడం పట్ల సంస్థ అధినేత డాక్టర్ రంజిత్‌కి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ స్ఫూర్తితో పేద కళాకారులను అదుకునేందుకు తనవంతు సహాయ సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

## వందేభారత్ రైలు నిలపడం పట్ల బిజెపి నాయకుల హర్షం

*మిర్యాలగూడ, మార్చి 12 ప్రభాతవార్త*

మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో వందేభారత్ రైలు నిలుపుతూ రైల్వేశాఖ ప్రకటన చేయడం పట్ల బిజెపి నాయకులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. నేటి నుంచి అందుబాటులోకి రానున్న సౌకర్యాన్ని వర్తక వాణిజ్య పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడ ప్రాంత ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి రోజు సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే వందేభారత్ రైలు వచ్చిపోయే సందర్భాల్లో ఒక్క నిమిషం పాటు మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో నిలపడం ద్వారా భక్తులకు ఎంతో ఉపయోగకరమన్నారు. అందుకు కృషి చేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి సాధినేని శ్రీనివాస్‌రావు, బిజెపి నాయకులు రమేష్, పురుషోత్తంరెడ్డి, బండారు ప్రసాద్, సీతారాంరెడ్డి, సరిత, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



*మిర్యాలగూడ,మార్చి 12 ప్రభాతవార్త*

ఘర్షణలో గాయపడి మిర్యాలగూడ ఏరియా అసుపత్రిలో చికిత్స పొందుతున్న దామరచర్ల మండలం గణేష్‌పహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రమావత్ సైదునాయక్‌ను మంగళవారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పరామర్శించారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కళాప్రదర్శన విషయంలో రెండు వర్గాలకు జరిగిన గొడవలో సైదునాయక్ తలకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఏరియా అసుత్రికి తరలించారు. సైదునాయక్ ఆరోగ్య యోగక్షేమాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈఘటనకు కారణమైన వారిని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ అధికారులను కోరారు. ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృత కాకుండా చూడాలని కోరారు. అయన వెంట జడ్పిటిసి లలితాహాతిరాంనాయక్, మాజీ సర్పంచులు , గ్రామపెద్దలు, మాజీ వార్డు సభ్యులున్నారు.

# ఆత్మకూరు(ఎస్) మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని

**ఆత్మకూరు(ఎస్),12మార్చి,(ప్రభాతవార్త:**
ఆత్మకూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆత్మకూరు(ఎస్) తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ(ఎంఎల్),న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేసి వినతి పత్రం అందజేశారు.ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ(ఎంఎల్),న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కునుకుంట్ల సైదులు పాల్గొని రైతులు ఆరుగాలం కష్టం చేసి పండించిన పంట చేతికి వచ్చే ముందు రైతే రాజు అన్న ప్రభుత్వాలు రైతులను విస్మరించారన్నారు.ఆత్మకూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని,నీరు లేక ఎండిపోయిన పొలాలకు ఎకరానికి నష్ట పరిహారం 30వేల రూపాయలు చెల్లించాలని,ఎస్సారెస్పీ నీటిని చివరి ఆయకట్టు వరకు అందులా చెరువులు,కుంటలు నింపాలని,రైతులను ఆదుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని,రైతు పండించిన పంటకు క్వింటాకు 500 బోనస్ ఇవ్వాలని,రైతుబంధు ఇవ్వాలని,రైతాంగానికి 2లక్షల రుణమాఫి చేయాలని,రైతులు పండించిన పంటకు మద్దతు ధర చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించాలని,మార్కెట్‌లో రైతాంగాన్ని మోసం చేస్తున్న




దళారులను అరికట్టాలని,ఉపాధిహామీ కూలీలకు 200 రోజులు ఉపాధిహామి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు పోరండ్ల దశరథ,మండల నాయకులు డేగల వెంకట కృష్ణ,కొండేటి సంజీవరెడ్డి,అరుణోదయ జిల్లా నాయకులు బోల్లే వెంకన్న, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు సామా నర్సిరెడ్డి,,పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్లనర్సక్క,సీతారాంరెడ్డి,మాచిరెడ్డి, వీరారెడ్డి,సుదగాని వెంకన్న,బోయిని నాగయ్య,తాళ్లపల్లి లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# త్రికుటేశ్వర ఆలయం హుండీ లెక్కింపు

## ..ఆలయానికి రూ.48,300ఆదాయం

**పెన్‌పహాడ్,12మార్చి,(ప్రభాతవార్త:**
మండలంలోని నాగులపహాడ్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ త్రికుటేశ్వరాలయం వద్ద మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ఈ నెల 7నుండి 11 వరకు నిర్వహించిన జాతర ఉత్సవాల్లో ఆలయానికి భక్తులు సమర్పించిన హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు.ఈ సందర్భంగా దేవాలయ ట్రస్ట్ కమిటి చైర్మన్ సంకరమద్ది రాఘవరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.రూ.13వేలు కళ్యాణం కట్నాలు,దర్శనం కానుకలు రూ.14వేలు,అభిషేక టికెట్ల ఆదాయం రూ.21,300 వచ్చిందని,కాగా మొత్తం ఆదాయం రూ.48,300 నమోదయియందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తండ భిక్షం, కోశాధికారి సంకరమద్ది దామోదర్‌రెడ్డి,సంకరమద్ది వెంకట్‌రెడ్డి,నారాయణ పుల్లారెడ్డి, సంకరమద్ది నారాయణరెడ్డి, సంకరమద్ది మోహన్‌రెడ్డి, నారాయణ పాపిరెడ్డి,నారాయణ కళింగరెడ్డి,నారాయణ నర్సిరెడ్డి,రావిరాల జానకి రాములు,మీసాల సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.



# సమీకృత వ్యవసాయంతో అధిక ఫల సహాయం

## ఏడిఏ సందీప్

**త్రిపురారం,12మార్చి,(ప్రభాతవార్త:**
రైతులు లాభసాటి వ్యవసాయం చేసేందుకుగాను సమీకృత వ్యవసాయాన్ని చేపట్టి అధిక ఫల సాయం పొందాలని హాలియా వ్యవసాయ సబ్‌డివిజన్ వ్యవసాయ ఇంచార్జ్ సహాయ సంచాలకులు సందీప్ అన్నారు.మంగళవారం స్థానిక రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న దృశ్య,శ్రవణ విధానంలో పాల్గొన్న రైతులకు పలు సూచనలు చేశారు. సబ్ డివిజన్ పరిధిలో త్రిపురారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని తక్కువ కాలంలో పంట చేతికొచ్చే వంగడాలను ఎంపిక చేసుకోవడంతోపాటు పంట మార్పిడి విధానం ద్వారా సేంద్రీయ సాగుకు మొగ్గు చూపాలన్నారు. రైతులు పంట సాగులో నూతన యాజమాన్య పద్ధతులను పాటించేందుకు ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు,నిపుణులు,వ్యవసాయ అధికారులు అందించే పలు సూచనలు, సలహాలు పాటించాలన్నారు.ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం



చేసుకోవాలన్నారు.ఉద్యానవన పంటల సాగులో భాగంగా మామిడి సాగులో పూతరాలేదానిపై సంబందింత అధికారులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకున్న విషయాలను పలువురు రైతులతో పంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి పార్వతి చౌహాన్,ఉద్యాయనవన శాఖ అధికారి మురళి, ఏఈవోలు ఎల్.స్వాతి,నాగరాజు, స్వాతి, రైతులు,తదితరులు ఉన్నారు.

# చిరుధాన్యాల వినియోగాన్ని పెంచాలి

## .ఐసిడిఎస్ సూపర్వైజర్ ఫరీదాబేగం

**త్రిపురారం,12మార్చి,(ప్రభాతవార్త:**
గర్భిణీ స్త్రీలు,బాలింతలు,చిన్నారుల్లో రక్తహీనత సమస్య నివారణ కొరకు చిరు ధాన్యాలతో కూడిన ఆహార పదార్థాల వినియోగాన్ని పెంచాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఫరీదాబేగం అన్నారు.పోషణ్ పక్వాడ కార్యక్రమాలలో భాగంగా నిర్వహిస్తున్న పోషణ్ పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉత్తమ పర్యవేక్షకురాలిగా ఫరీదాబేగం:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దామరచెర్ల ప్రాజెక్టు పరిధిలో పని చేస్తున్న అంగన్వాడీ సూపర్వైజర్ షేక్ ఫరీదాబేగం ఉత్తమ పర్యవేక్షకురాలిగా ఎంపికైన సందర్భంగా మంగళవారం మండలంలోని పెద్దదేవులపల్లి ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమెను పలువురు అంగన్వాడీ టీచర్లు,సహాయకులు ఘనంగా సన్మానించారు.



# సూర్యాపేట వార్త

## పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్లను అప్పగించిన సిఐ నాగార్జున

**మిర్యాలగూడ, మార్చి 12 (ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మొబైల్‌ఫోన్లు పోగొట్టుకున్న 4గురు బాధితులకు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్(సిఇఐఆర్) పోర్టల్‌ను ఉపయోగించి పోగొట్టుకున్న, దొంగిలించబడిన మొబైల్‌ఫోన్లను గుర్తించి మంగళవారం వాటిని నిజమైన యాజమానులకు మిర్యాలగూడ టూటౌన్ సిఐ నాగార్జున అందజేశారు. ఈ మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసిన కానిస్టేబుల్ రామకృష్ణను సిఐ అభినందించారు. అయన వెంట ఎస్ఐ కృష్ణయ్యలున్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

**మోతె,12మార్చి,(ప్రభాతవార్త:**



మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఎస్సీ కాలనీవాసులు మంచినీళ్లకోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి డిఎంఎస్ఓ నిధుల నుండి సిరికొండ గ్రామంలోని ఎస్సీ కాలనీకి 5వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌ను మంజూరు చేశారు.మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి భూమి పూజ చేశారు.అనంతరం ట్యాంక్ ఎస్సీ కాలనీలో నిర్మాణం కోసం ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులనుండి 2లక్షల 20వేల రూపాయల నిధులు బోర్ కోసం విడుదల కావడంతో ఎస్సీకాలనీలో వేసిన బోర్‌ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సిరికొండ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నందిగామ కృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు కొప్పరాజు సతీష్‌బాబు,గునగంటి వెంకటనారాయణ,రామస్వామి, వెంకట్ రెడ్డి, ఉప్పల వీరస్వామి, నందిగామ రామిరెడ్డి మాజి ఉప సర్పంచ్ బోర్ర మధుసూదన్, మాజి వార్డు మెంబర్ జలంధర్‌రెడ్డి,గోవర్ధన్,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుబోర్ర వెంకటేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నార

## పంటలు ఎండిపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

**గుండాల (ప్రభాతవార్త:**
భూగర్భ జలాలు అడుగంటి పోయి ఎండిపోయిన పంటలకు ఎకరాకు 30వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బీజేపీ దళిత మోర్చా మండల శాఖ అధ్యక్షులు చేడ నాగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పండించిన పచ్చని పంటలు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఎండిపోయిన పంటలు మూగజీవాలకు మేతకు అమ్ముకోవాల్సిన దుస్థితి గ్రామాల్లో నెలకొన్నది. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం మేలుకొని తక్షణమే గుండాల మండలాన్ని కరువు ముండలంగా ప్రకటించి వ్యవసాయ రైతంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నవాబ్ పేట రిజర్వాయర్ నుంచి సాగునీటి జలాలను తక్షణమే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రైతుల రుణాలను మాఫీ చేసి తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# పంట పొలాలు ఎండిపోతున్నాయని ఎమ్మెల్యేకు వినతి

గుండాల ప్రభాతవార్త:

తలాపునే నవాబ్ పేట రిజర్వాయర్ ఉన్న సాగునీటిని విడుదల చేయకపోతుండడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని స్థానిక వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, బీఆర్ఎసన గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం మండలంలోని వస్తా కొండూరు, బండ కొత్తపల్లి గ్రామాలకు వచ్చిన సందర్భంగా వైసన ఎంపీపీ భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట పొలాలు బీటలు వారి ఎండిపోతున్నాయని, నవాపేట రిజర్వాయర్ నీటిని విడుదల చేయించి మండల రైతులను ఆదుకోవాలని వినతిపత్రంలో ఆయన పేర్కొన్నారు .దీనికి స్పందించిన ఎమ్మెల్యే రిజర్వాయర్ సంబందించిన ఎస్ఈకి ఫోన్ చేసి గుండాల మండలానికి తక్షణమే నవాబ్ పేట రిజర్వాయర్ నీళ్లు వదలాలని ఆదేశించారు. మరో రెండు రోజుల్లోపు రైతుల సమస్యలను



పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రాగం సోమన్న పాల్గొన్నారు.

# ఎండిన పంటలను అంచనా వేసి ఎకరానికి రూ.30వేలు పరిహారం ఇవ్వాలి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త

ఎండిన పంటలు అంచనా వేసి ఎకరాకు రూ.30వేల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దోతిగూడెం, అంతమ్మగూడెం గ్రామాలలో ఎండిపోయిన పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలన చేయడం జరిగింది. అనంతరం ఎండిన పంట పొలాలను పరిశీలించారు. ఎకరానికి రూ.30వేలు నష్టపరిహారం ఇవ్వాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన అనంతరం తహసిల్దార్‌కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు,



గూడూరు బుచ్చిరెడ్డి, దోతిగూడెం సిపిఎం శాఖ కార్యదర్శి ముద్దం సత్తయ్య, రైతులు గుర్రం రామచంద్రారెడ్డి, ముత్తం సత్తయ్య గజ్జి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సరైన ధర రాని కారణంగా రాజాపేట తైబజారు వేలం రద్దు

### -18వ తేదీన మరోసారి వేలంపాట

### -గ్రామపంచాయతీ కార్యదర్శి రేకుపల్లి భాస్కర్ రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే తైబజారు సంత వేలంపాట సరైన ధర రాని కారణంగా రద్దు చేస్తూ ఈనెల 18వ తేదీన మరోసారి వేలంపాట నిర్వహించనున్నట్లు రాజాపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులకు వివరాలు చెప్పారు. రాజాపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి దినకర్ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన రాజాపేట తైబజార్ వేలంపాట నోటిఫికేషన్ విడుదల చేసి విస్తృత ప్రచారం చేయగా, ఈనెల 11వ తేదీన మహాత్మా గాంధీ కూడలి వద్ద ప్రత్యేక సమావేశం నిర్వహించి వేలంపాటను జరుపగా రూ.48,500ల పాటతో సిరుపంగా కుమార్ అనే వ్యక్తి దక్కించుకున్నారని చెప్పారు. కాగా డిపిఓ ఆదేశాల మేరకు కనీసం రూ.1,53,000 వేలంపాట ఉండాలని నిబంధనలు ఉండగా వేలంపాటను రద్దు చేస్తున్నట్లు భాస్కర్ రెడ్డి చెప్పారు. మరోసారి నోటిఫికేషన్ విడుదల చేస్తూ ఈనెల 18వ తేదీన సోమవారం టెండర్లు వేయాలని, అందుకోసం ఆహ్వానం పలకనున్నట్లు ఆయన చెప్పారు. 12 నెలల పాటు సమయం



ఉండే వేలంపాటలో దక్కించుకున్న వారు డబ్బులు వసూలు చేసుకోవచ్చని కాగా గత ఏడాది ఇదే నిబంధనతో ఉండగా రూ.1,07,000లకు వేలంపాట దక్కించుకున్న వ్యక్తి ముందుకు రాకపోవడంతో గ్రామపంచాయతీ ద్వారా సిబ్బంది సహకారంతో డబ్బులు వసూలు చేయగా ప్రతివారం రూ.2వేలు వసూలు అయినట్లు చెప్పారు. ఇతర రవాణా వాహనంలపై డబ్బులు వసూలు చేయొద్దని కొత్త నిబంధనం రావడంతో పాటు మండలంలో మరో రెండు గ్రామాల్లో కొత్తగా సంతలు ఏర్పాటు కావడంతో ఈ పరిస్థితి నెలకొంది. రూ.1,53,000లకు బదులు రూ.60వేలకు కుదించినట్లయితే ఎవరైనా ముందుకు వస్తారని పలువురు స్పష్టం చేశారు.

# బీసీ కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి మంగడలం బసవపురం గ్రామంలో మంగళవారం బీసీ కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ నిధుల సహకారంతో చేపట్టడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో అన్ని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేర్పడతామని అన్నారు.



# పెండింగ్ జీతాలు విడుదల చేయించాలని ఎమ్మెల్యేకు వినతి

గుండాల ప్రభాతవార్త:

దినం పని చేస్తే పూటగడమని తమకు బకాయి బేతనాలను వెంటనే విడుదల చేయించాలని గ్రావ ుపం చాయతీ కార్మికులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అం దజేశారు. మంగళవారం ఆయన మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన సం దర్భంలో గ్రామప ంచాయతీ కారి ్మకులు తమ డిమా ఒడ్లను పరిష ్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ



కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు శాకాపురం శేఖర్, ఉపాధ్యక్షుడు ఇటికాల పరశురాములు, మల్లేష్, సోమయ్య, మంజుల, బుచ్చమ్మ పాల్గొన్నారు.




యాదగిరిగుట్ట. భునగిరి, బీబీనగర్, ఆలేరు, రాజపేట, వలిగొండ, తుర్కపల్లి, గుండాల, మెత్కేర్, రామన్నపేట

# నర్సరీ ప్రకృతి వనం పనులు పరిశీలన

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రం కంది గడ్డ తండా గ్రామపంచాయతీలో నర్సరీ పల్లె ప్రకృతి వనం పనులను ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ మంగళవారం పరిశీలించారు. వచ్చే హరితహారం నాటికి మొక్కలు సిద్ధంగా ఉండేలా చూడాలని తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ విజయసంకల్ప యాత్రకు బయలుదేరిన మండల బీజేపీ శ్రేణులు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి ఎల్‌బీ స్టేడియంకుఆత్మకూరు మండల బీజేపీ శ్రేణులు బయలుదేరారు. వీరిలో ఆత్మకూరు మండల నాయకులు, మండలఅధ్యక్షులు గజరాజ్ కాశీనాథ్, రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా నాయకులు బొబ్బలా ఇంద్రారెడ్డి, రిటైర్ ఎసీపీ బొట్టు కృష్ణ, బండారి సత్యనారాయణ, మండల నాయకులు తవిటి రాంరెడ్డి, శ్రీహరి, సాయిరెడ్డి చంద్రారెడ్డి, బబ్బురి శివలింగం, రాఘవేందర్ రెడ్డి, యాస వెంకటరెడ్డి, నర్సింహా, ఆకుల సత్తయ్య, లోడే వెంకటయ్య, సురేష్, విజయ్, సహదేవ్, సారగాండ్ల బాలనర్సింహా, గడ్డం స్వామి, రాగటి సురేష్, పల్లపు విజయ్, అశ్రాఫ్, గజ్జెల్లి మధు, పైల్లా ప్రశాంత్, లోడి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గౌస్ నగర్‌లో మేకల దొంగతనం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి మండల పరిధిలోని గౌస్ నగర్ గ్రామ శివారులోని బోడ పట్ల కృష్ణారెడ్డి బావి వద్ద సోమవారం రాత్రి రెండు మేకలు ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం మందలో రెండు మేకుల కనిపించకపోవడంతో రైతు సీసీ పుట్టేజి గమనించగా ఇద్దరు దుండగులు వచ్చి రెండు మేకలను ఎత్తుకెళ్లినట్లు గుర్తించిన రైతు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. గతంలో కూడా మూడు మేకలను ఎత్తుకెళ్లారని, తరచూ దొంగతనాలు జరుగుతండడంతో రైతులు తీవ్ర ఆందోళనలు చెందుతున్నారని స్థానికులు తెలిపారు.

# వెల్మినేటి ప్రహల్దాధకు 7 ఏండ్ల జైలు శిక్ష, రూ.10వేల జరిమానా

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఆత్మకూరు మండల కేంద్రంలోని లోడీ సోమయ్య, రాములమ్మ దంపతులపై 2016 జూలై 17న జరిగిన హత్యాయత్నం, చోరీ కేసులలో నిందితుడైన కొరటికల్‌కు చెందిన వెల్మినేటి ప్రహల్లాధకు భువనగిరి కోర్టు 7 ఏండ్ల కఠిన జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించింది.

# శాస్త్రోక్తంగా శివపార్వతులకు చందన స్నాన ఉత్సవం

### కన్నుల పండువగా మహా పూర్ణాహుతి ఉత్సవం





మేళ్లచెరువు మార్చి 12 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతర 5వ రోజు కార్యక్రమాల్లో భాగంగా శా స్త్రోక్తంగా శివపార్వతులకు చందన స్నాన ఉత్సవం కన్నుల పండువగా మహా పూర్ణాహుతి ఉత్సవం, మహాన్యాసపూర్వక రు ద్రాభిషేకములు, హారతులు, గుడిసేవలు జరిగాయి. తెలుగు రాష్ట్రాలస్థాయి ఎద్దుల పందెములు, మెన్ అండ్ ఉమెన్ కబడ్డీ పోటీలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. 9సైజుల ఎద్దుల పందెములు జరుగుతుండగా 3 సైజుల ఎద్దుల పందెములు పూర్తయ్యాయి. పూర్తయిన సైజులో 4 పండ్ల విభాగంలో పల్నాడు జిల్లా పాలడుగుకు చెందిన శాఖమూరి విజయ్‌పవన్ ప్రథమ బహుమతి రూ.1 లక్ష, ద్వితీయ బహుమతి పల్నాడు జిల్లా పెదకాకానికి చెందిన శ్రీనివాసరావుకు ద్వితీయ బ హు మతి రూ.50వేలు, ఆరుపండ్ల సైజులో గుంటూరు జిల్లాకు గుండ్లవల్లి లక్ష్మి దీక్షిత చౌదరికి చెందిన ఎద్దులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నందున ప్రథమ బహుమతి హీరో హోండా అందుకున్నారు. జూనియర్ సైజులో హుజూర్‌నగర్‌కు చెందిన సుంకి సురేందర్‌రెడ్డి ఎద్దులు ప్రథమ బహుమతి గెలుచుకొని బుల్లెట్‌ను అందుకున్నారు. హైద్రాబాద్‌కు చెందిన రోహిన్‌బాబు ఎద్దులు ద్వితీయ బహుమతిని గెలుచుకొని రూ.లక్ష నగదు బహుమతిని అందుకున్నారు. మహిళ కబడ్డీ పోటీలలో కృష్ణాజిల్లా జట్టుకు ప్రథమ బహుమతి, సూర్యాపేట జట్టుకు ద్వితీయ బహుమతి, రంగారెడ్డి జట్టుకు తృతీయ, వైజాగ్‌కు చెందిన జట్టుకు 4వ బహుమతిని అందుకున్నారు. ఇంకా ఆరుజట్ల ఎద్దుల పందెములు, మెన్ కబడ్డీ పోటీలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, ఎస్ఐ పరమేష్, కాకునూరు భాస్కర్‌రెడ్డి, కందుల సురేష్‌చౌదరి, బోగాల కొండారెడ్డి, నాగండ్ల శంభిరెడ్డి, రామచంద్రగౌడ్, సోమా నాగేశ్వరరావు, ఒరుగంటి నర్సింహారావు, శ్రీనివాసరావు, పద్మ, గణేష్, గోవిందరెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు, శంభయ్య, వెంకటేశ్వర్లు, చినబాబు, చందర్‌రావు, శంకర్‌తోపాటు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, జాతర కమిటీల సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో బిసిలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### - బిసినేత ధనుంజయనాయుడు డిమాండ్

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 12 ప్రభాతవార్త



ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ఎస్సీలకు, మరియు ఎస్టీలకు రూ.6 లక్షలు ఇవ వ్వడాన్ని స్వాగతిస్తున్నామని అలాగే బిసిలకు కూడా రూ.6 లక్షలు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కన్వీనర్ ధూళిపాల ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు సాధించాలంటే జనాభాలో 52శాతం ఉన్న బిసిలు అత్యంత కీలకం అన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న బిసిలు అనగా తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి బిసి కుటుంబానికి ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, హుజూర్‌నగర్ మండల అధ్యక్షులు గడ్డం అంజియాదవ్, హుజూర్‌నగర్ పట్టణ మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ప్రధాన కార్యదర్శివెంకటేశ్వర్లు, బిసి సీనియర్ నాయకులు అజయ్‌కుమార్, ముశం సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, చిలకరాజు శ్రీను, ఽవెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, చిలకరాజు కృష్ణ, శెట్టి శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పేదలకు ఉపాధి హామీ పనులు కల్పించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 12 ప్రభాతవార్త



తెలంగాణ పట్టణ ప్రాంతాలలో పేదలను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించి పేద, వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. చిన్న సన్నకారు రైతులు కేంద్రంపై పోరాటాలు నిర్వహించాల్సిన అవసరంఉందన్నారు. రైతు పండించిన పంటకు ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతోపాటు పండిన పంటను కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని మఠంపల్లి మండలంలో 2700 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 30 మందికి మాత్రమే పోడు పట్టాలు ఇచ్చారనిఅన్నారు. మిగిలిన పోడు భూముల రైతులకు భూమి హక్కుపత్రాలు ఇప్పించడంలో తాత్సారం చేస్తున్నారని అన్నారు. వాస్తవ సాగుదారులందరికీ హక్కు పత్రాలుఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా 11లక్షల 50వేల మంది రైతులు హక్కు పత్రాల కొరకు ఎదురు చూస్తుంటే కేవలం కొన్ని వందల మందికి మా త్రమే గత ప్రభుత్వం కంటి తుడుపు చర్యలాగా హక్కుపత్రాలు ఇచ్చారని ఆయన ఆరోపించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు కేటాయించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని అభివృద్ధి పేరుతో ప్రతి ఏటా నిధుల కోత విధించడం విచారకరమని వ్యవసాయం యాంత్రీకరణ అవుతునందున చేతినిండా పనిలేక వ్యవసాయ కార్మికులు వలసలు పోయే దుస్థితి దాపురించిందని తక్షణమే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీల జీవన విధానంపై సమగ్ర సర్వే నిర్వహించి తెలంగాణవ్యవసాయ కార్మి క సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య అధ్యక్షతన జరిగిన ఈ వర్క్‌షాప్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నారసాని వెంకటేశ్వర్లు, ఆరె రామకృష్ణారెడ్డి, బానోతు బాలునాయక్, హర్యానాయక్, వెంకన్న, శ్రీను, భిక్షం, రమేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి పోలింగ్ బూత్ సమ్మేళనానికి తరలి వెళ్లిన నేతలు

నేరేడుచర్లటౌన్ మార్చి 12 ప్రభాతవార్త



హైద్రాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ముఖ్య అతిధిగా పాల్గొనే పోలింగ్ బూత్ సమ్మేళనానికి మంగళవారం నేరేడుచర్ల నుండి బిజెపినేతలు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో బిజెపి రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి, నేరేడుచర్ల పట్టణ, మండల అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి,పార్దనబోయిన విజయ్‌కుమార్, పాలకీడు మండల అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్‌రెడ్డి, బిజెపి నాయకులు తాళ్లూరి రమేష్, జూలూరు అశోక్, బూత్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు ఉన్నారు.

# కార్మికులంతా భద్రతా పరికరాలను ధరించాలి

మేళ్లచెరువు మార్చి 12 ప్రభాతవార్త



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ఆవరణలో మంగళవారం జరిగిన జాతీయ భద్రతా వారోత్సవాల కార్యక్రమాలలో పాల్గొన్న ఫ్యాక్టరీస్ ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ కార్మికులంతా భద్రతా పరికరాలను ధరించాలని, భద్రతా సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని, జీరో యాక్సిడెంట్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. తొలుత జ్యోతిప్రజ్వలన కార్య క్రమాన్ని నిర్వహించారు. కాలనీలో గల మహిళలను భద్రతపై వేసిన ముగ్గులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశా రు. అట్టి మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాలలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు, సూర్యనారాయణ, వేణునాయుడుతోపాటు అన్ని శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు, కార్మిక ఉద్యోగ కుటుంబాల సభ్యులు, కాలనీపాఠశాల విద్యార్థులుపాల్గొన్నారు.

# నేరేడుచర్ల వనిత క్లబ్ నూతన కార్యవర్గం

నేరేడుచర్లటౌన్ మార్చి 12 ప్రభాతవార్త

నేరేడుచర్ల వాసవి వనితా క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. వనితా క్లబ్ అధ్యక్షురాలిగా గెల్లి ప్రసన్నలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా చెరుకు కవి త, కోశాధికారిగా గరిణె జ్యోతిలు ఎన్నికైనట్లు వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ప్రకటించారు. తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వనితాక్లబ్‌కు ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణె అరుణ, జిల్లా అధికారులు రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ వాసంతి, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతలతో పాటు స్థానిక వాసవి వనిత క్లబ్‌ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.




# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు

కొండమల్లేపల్లి, మార్చి 12 (ప్రభాతవార్త):

మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మహిళలకు ఆర్థికంగా తోడ్పాటును అందిస్తామని వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రెండు బస్సుల్లో సుమారు 100మంది మహిళా సంఘం సభ్యులు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగే మహిళా సదస్సు బహిరంగ సభకు బయలుదేరుతున్న సందర్భంగా మహిళలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మహిళ్యా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక భరోసా నిచ్చేందుకు తెలంగాణ మహిళా శక్తి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోందన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలతో పాటు స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులెవరైనా ప్రమాదవశాత్తు లేదా సహజంగా మరణిస్తే గ్రూప్ నుంచి తీసుకున్న లోన్ పూర్తిగా మాఫీ చేయనున్నారని వారి కోసం ప్రత్యేక రుణ ఇన్సూరెన్స్ పథకం అమలు చేస్తారని మహిళలకు రూ.5లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తారని ఒక్కో గ్రామ సమాఖ్య పరిధిలోని




సంఘాలకు రూ.కోటి వరకు లోన్ మంజూరు ఇస్తారని సంఘాల మహిళలందరికి ఉపాధి కల్పించడంతో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యే కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో ఎపీఎం శ్రీనివాస్, సీసీ రమేష్, వివోఏలు శ్రీను, సరిత, సంధ్య, లింగమ్మ, రాజు, స్వామి, బాబు, ముత్యాలు, నాగమణి, మండల మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో క్రమశిక్షణ, పట్టుదల పెరుగుతుంది

మోత్కూర్, (ప్రభాతవార్త):

క్రీడలతో క్రమశిక్షణ, పట్టుదల, కార్యదీక్షత పెరుగుతుందని మోత్కూర్‌కు చెందిన ఎన్ఆర్ఐ పోచం నారాయణ అన్నారు. నారాయణ స్వచ్ఛందంగా నిర్మించిన నియో స్పోర్ట్స్ క్లబ్‌లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్(డబుల్స్), క్రికెట్ క్రీడోత్సవాల విజేతలకు సోమవారం రాత్రి పొద్దుపోయాక బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. మోత్కూరు ప్రాంతంలో ఉన్న యువతకు, విద్యార్థులకు క్రీడల పట్ల, వ్యాయామం పట్ల అవగాహన పెంపొందించాలన్న లక్ష్యంతోనే తను స్వచ్ఛందంగా నియో స్పోర్ట్స్ క్లబ్‌ను ప్రారంభించానని, తమ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ క్రీడోత్సవాలు విజయవంతమైనట్లు పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి బాల్ బ్యాడింటన్‌లో ప్రథమ బహుమతి ద్రోణాచార్య టీం మిర్యాలగూడ వారు, ద్వితీయ బహుమతిని యాదగిరిగుట్ట వారు, తృతీయ బహుమతిని నకిరేకల్ వారు, చతుర్థ బహుమతిని నియో స్పోర్ట్స్ క్లబ్ మోత్కూరు వారు గెలుచుకున్నారు. క్రికెట్ ప్రథమ బహుమతిని మోత్కూర్ క్రీడాకారులు, ద్వితీయ బహుమతులు కూరెళ్ళ క్రీడాకారులు,



తృతీయ బహుమతిని రాజు టీం మోత్కూరు వారు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక స్టేషన్ ఎస్ఐ సాయి దీపక్, నియో స్పోర్ట్స్ క్లబ్ కమిటీ సభ్యులు బాదె లక్ష్మణ్ వర్మ, వాసం వాసు, బద్దం నాగార్జున్ రెడ్డి, పురుగుల శీను, నరేందర్ రెడ్డి, శివ, కూరెళ్ళ ఇంద్రశేఖర్, కోల శివకుమార్, చెడిపెల్లి ఆదిత్య, కూరెళ్ల రమేష్, కాసమేని రవికుమార్, మొరిగాల శీను, వాడకాల బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల నిలువుదోపిడీని అరికట్టాలి

## -సీపీఎం మండల కార్యదర్శి శశిధర్ రెడ్డి

వేములపల్లి (ప్రభాతవార్త):

భూగర్భజలాలు అడగంటి నీరందక పంట పొలాలు ఎండిపోయి రైతాంగం ఇబ్బందులతో ఉండగా వ్యయ ప్రయాసలతో పండిన పంటకు సరైన ధర వస్తుందని ఆశతో ఉన్న రైతులకు రైస్ మిల్లర్ల నిలువు దోపిడీ చేసి దోచుకుంటున్నారని సీపీఎం వేములపల్లి మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. గతవారం వరి కోతలు వారం రోజులైందని, మూడు, నాలుగు రోజులు మాత్రమే క్వింటాలుకు రూ.2700 పైగా ధరను చెల్లించిన తరువాత మిల్లర్లు సిండికేట్‌గా మారి క్వింటాలుకు మూడు వందలు తగ్గించి రూ.2400 మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. దీంతో రైతాంగానికి కనీస పెట్టుబడులు రాని పరిస్థితి దాపూరించిందన్నారు. వారం రోజుల్లోనే ఇంత తేడా రావడం మిల్లర్ల మాయజాలానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినట్లయితే రైతులకు ఈ తిప్పలు తప్పేవని ప్రత్యామ్నాయం లేక ధాన్యాన్ని మిల్లర్లు అడిగిన కాడికి అమ్ముకొని పోయే



పరిస్థితి ఏర్పడిందన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో నేటికీ రైతు పండించిన పంటను అమ్ముకునే మార్కెట్ వసతి లేకపోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు అధికారులు స్పందించి మిల్లర్ల మాయాజాలాన్ని అరికట్టి ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు రొండి శ్రీనివాస్, చలబోట్ల ప్రణీత్ రెడ్డి, విష్ణు, మునగాల నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బాండ్ల వివరాలు బహిర్గతం చెయ్యాలి

మోత్కూర్, (ప్రభాతవార్త):

సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎస్‌బిఐ ఎన్నికల బాండ్ల వివరాలు బహిర్గతం చెయ్యాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు సీపీఎం పార్టీ మోత్కూరు మండల కమిటీ ఆధ్వర్యంలో, మోత్కూర్ ఎస్‌బిఐ బ్రాంచ్ ముందు నిరసన తెలిపి, బ్యాంక్ మేనేజర్‌కి వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం బొల్లు యాదగిరి మాట్లాడుతూ.. ఈ మోసాన్ని దేశంలోని ప్రతి ప్రజాస్వామ్య వాది, ఈ విధానాన్ని ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, గుండు లక్ష్మి, కొంపల్లి గంగయ్య, రాములు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే సామేల్ సహకారంతో గురుకుల పాఠశాలకు రోడ్డు వేయడంతో నెరవేరిన కల

## -10లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు పూర్తి

తుంగతుర్తి, మార్చి 12 (ప్రభాతవార్త):

తుంగతుర్తి మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలకు గత 30 సంవత్సరాలుగా పాఠశాల వెళ్ళుటకు గతుకుల రోడ్డుతో పాదావారులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. దీనితో పాటు వానాకాలం వస్తే పెద్ద పెద్ద గుంతలతో బురదమయం కావడంతో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది కూడా ఎన్నో కష్టాలు చవి చూశారు. ప్రిన్సిపాల్ శ్యామలత అడిగిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా తక్షణమే ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో 10లక్షల రూపాయలు కేటాయించడంతో నేడు పూర్తిస్థాయిలో సీసీ రోడ్డు అందుబాటులోకి రావడంతో పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, మేధావులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# ఇంటర్ పరీక్షల విధుల నుండి డిపార్ట్మెంటల్ ఆఫీసర్ తొలగింపు

కొండమల్లేపల్లి, మార్చి 12 (ప్రభాతవార్త):

నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రం డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సాయిలును ఉన్నతాధికారులు విధుల నుండి తొలగించారు. దేవరకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా పనిచేసే సాయిలును కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రానికి డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌గా నియమించారు. అయితే పరీక్షల డ్యూటీలో ఉన్న మహిళా లెక్చరర్ పట్ల డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సాయిలు అమర్యాదగా ప్రవర్తించడంతో నాలుగు రోజుల క్రితం ఆ మహిళా లెక్చరర్ డీఐఈవో దస్రునాయక్‌కు ఫిర్యాదు చేసింది. మహిళా లెక్చరర్ చేసిన ఫిర్యాదుపై డీఐఈవో ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో సదరు మహిళా లెక్చరర్ ఇంటర్ బోర్డు కమీషనర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేసింది. మహిళ లెక్చరర్ చేసిన ఫిర్యాదుపై స్పందించిన కమీషనర్ విచారణకు ఆదేశించడంతో విచారణ జరిపి మహిళ లెక్చరర్‌పై అమర్యాదగా ప్రవర్తించింది వాస్తవమని నిర్ధారించడంతో కమీషనర్ సాయిలును డిపార్ట్మెంటల్ ఆఫీసర్ విధుల నుండి తొలగించారు. సాయిలు వ్యవహారం మొదటి నుండి వివాస్పదంగానే ఉంది. రెండు నెలల క్రితం నిర్వహించిన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు డిండి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ కళాశాలకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌గా వెళ్లి సాయిలు పరీక్ష పత్రాన్ని బయటకు చేరవేశారన్న ఆరోపణలతో విచారణ జరిపిన అధికారులు అప్పట్లో ఆయనను విధుల నుండి తొలగించడం విశేషం. తొలగించిన అధికారులు మళ్లీ ఏ రకంగా ఆయనను ఇంకో పరీక్ష కేంద్రానికి డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ఎలా నియమించారు అన్న విషయాలను విచారణ చేస్తే వాస్తవాలు బహిర్గతమయ్యే అవకాశం ఉంది.

# వీధి దీపాల మరమ్మత్తులు

కొండమల్లేపల్లి, మార్చి 12 (ప్రభాతవార్త):



కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తబావి గ్రామంలో వెలగని దీపాలు వేయించాలని పంచాయతీ కార్యదర్శి నరసింహులుగౌడ్‌కు గత 20రోజులుగా చెప్పిన పట్టించుకోక పోవడంతో ప్రత్యేక అధికారి లింగంకు చెప్పారు. అయిన వినకపోవడంతో ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డితో కలిసి ఎంపీడీవో రాంరెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి కొత్తబావి గ్రామంలో వీధి దీపాల మరమ్మత్తులు, వెలగని చోట్ల కొత్తవి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింహగౌడ్, ఏరుకొండ రాము, పిల్లి రామస్వామి, పిల్లి కృష్ణ, రామచంద్రం, జాలా బుచ్చయ్య, పిల్లి శ్రీనయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఎంపీపీ, ఎంపీడీవోలకు ప్రత్యేక

## రెండు కార్లు ఢీ కొని వ్యక్తి మృతి, నలుగురికి గాయాలు

*నాగారం, మార్చి 12, ప్రభాతవార్త:-*



రెండు కార్లు ఎదురెదురు ఢీకోనగా వ్యక్తి మృతిచెంది నలుగురికి గాయాలైన సంఘటన నాగారం మండల పరిధిలోని డి కొత్తపల్లి స్టేజి సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులకు తెలిపిన ప్రకారం నాగారం గ్రామానికి చెందిన గూడెపు కిరణ్ కుమార్ (35) కూలి పని చేసుకుంటూ జీవనం గడిపేవాడు. జాజిరెడ్డిగూడెం మండలం సర్వపల్లి గ్రామానికి చెందిన పంది సైదులుతో కలిసి నిన్నటి రోజు సైదులు కారులో నాగారం నుండి పర్వపల్లికి వెళుతూ డి.కొత్తపల్లి గ్రామ సమీపంలో వెళ్ళేసరికి పంది సైదులు తన కారును అతివేగంతో నిర్లక్ష్యంగా నడుపుతూ అర్వపల్లి వైపు నుండి నాగారం వైపు వస్తున్న మరో కారుకు ఎదురుగా వెళ్ళి అతివేగంగా ఢీకొట్టడంతో రెండు కార్లలో ఉన్న అయిదుగురికి గాయాలు కాగా వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గూడెపు కిరణ్‌కు బలమైన గాయాలతో చికిత్స పొందుతూ ఏరియా హాస్పిటల్‌లో సోమవారం మృతి చెందారు. భార్య గీత ఫిర్యాదు మేరకు సైదులు పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

## సోషల్ మీడియా వాలెంటీర్ల సమావేశానికి తరలి వెళ్ళిన బిజెపి నాయకులు

*తిరుమలగిరి, మార్చి 12, ప్రభాతవార్త:-*



హైదరాబాద్‌లో జరిగే సోషల్ మీడియా వాలెంటీర్ల సమావేశానికి మండలంతం నుండి బిజెపి నాయకులు తరలి వెళ్ళారు. వెళ్ళిన వారిలో జిల్లా నాయకులు మూల వెంకట్ రెడ్డి, చిర్రబోయిన హనుమంతు, టౌన్ అధ్యక్షులు వేల్పుల బంగారి మరియు తదితరులు వెళ్ళారు.

## శ్రీఆంజనేయస్వామివారికి పంచామృత అభిషేకాలు

*హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 12 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీ వేణుగోపాలస్వామివారి దేవాలయంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయ స్వామివారి పంచామృత అభిషేకములు ఘనంగా నిర్వహించి నట్లు ఆలయ ఈవో ఎంపి.లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, నారికేళం, పులిహోర, పూలదండలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామివారి పూజా కార్యక్రమా నికి సహకరించిన చందూరు ప్రతాప్‌కుమార్, కారంశెట్టి రవి, కోగంటి రామానుజన్, కొత్త ప్రవీణ్‌కుమార్ గుప్తలకు ఆలయ కమిటీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారా చార్యులు, మనోహరాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాఘవాపురంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం

*బీబీనగర్, మార్చి 12 ప్రభాతవార్త*




కతెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు కోసం లక్ష్మీదేవిగూడెం, రాఘవాపురం గ్రామాలను ఎంపిక చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి రోజు ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, ఎంపిపి సుధాకర్‌గౌడ్ తదితరులు హాజరై ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ క్యాంపును చేపట్టిన కళాశాల ప్రిన్సిపల్ ఆర్.పాండురంగ శర్మ, ప్రోగ్రాం నిర్వాహకులు డా॥విజయలక్ష్మీ, స్రవంతి, ప్రతిభ, సంతోషలను అభినందించారు. ఈ కార్యక్రమం ఏడు రోజుల పాటు నిర్వహిస్తామని, స్వచ్ఛ భారత్, హరితహారం, ఓటర్ల అవగాహన కార్యక్రమం, హెల్త్ క్యాంపు, ఇంటింటి సర్వే ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## జైకేసారంలో పరీక్షా ప్యాడ్స్ పంపిణీ

*చౌటుప్పల్, మార్చి 12 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో సమకూర్చిన పరీక్షా ప్యాడ్స్‌ను మంగళవారం బిఆర్ఎస్వి నాయకులు దొడ్డి గణేష్, గంగదేవి శివ, దొడ్డి మత్స్యగిరి, గంగదేవి బాలకృష్ణ, కొర్పురి నరేష్, కంచర్ల మత్స్యగిరి, కల్లెం నవీన్, దొడ్డి శివ, ఆడెపు వినయ్ తదితరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్షిక పరీక్షలపై అవగాహన కల్పించారు.

## లక్కారంలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, మార్చి 12 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానో పాధ్యాయులుగా బూడిద తరుణ్, ఉపాధ్యాయులుగా, ప్రవీత, భార్గవి, కౌషిక్, లింగస్వామి తదితరులు వ్యవహరించారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి గోపి, డి.దుర్గాబాయి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

*నకిరేకల్, మార్చి 12, ప్రభాతవార్త:-*

నకిరేకల్ మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కందికంటి పిచ్చమ్మ గారు అకాల మరణం చెందగ తక్షణ ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి అన్ని విధాలా అండగ వుంటానని భరోసానిచ్చిన బిజిఆర్, వారితోపాటుగా బచ్చుపల్లి మునేందర్ రావు, కందికంటి అంజయ్య మరియు తదితరులు నివాళులు అర్పించారు.



## శివాలయానికి ధ్వజస్తంభం, ఇత్తడి తొడుగు, స్వామివారికి వెండి ఆభరణాల బహుకరణ

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



పట్టణంలోని కోదండ రామాలయంలో వేంచేసియున్న అన్నపూర్ణ సమేత బోలా లింగేశ్వర స్వామి(శివాలయం) వారి ఆలయ ధ్వజస్తంభమును దానికి ఇత్తడి తొడుగులు, స్వామివారికి వెండి ఆభరణాలను శ్రీ కోదండ రామచంద్ర స్వామి దేవాలయ ధర్మకర్త నాగు బండి రంగాకు అందజేసినట్లు దాతలు శారద రాజశేఖర్ వారి కుమారులు సూర్యవంశీ శివ దత్తులు తెలిపారు. కోదాడ పట్టణంలో ప్రతిష్ఠ మహోత్సవం జరుపబోతున్న కోదండ రామాలయంలో వేంచేసియున్న అన్నపూర్ణ సమేత బోలా లింగేశ్వర స్వామి వారి ఆలయానికి ఆలయ ద్విజ స్తంభం, ఇత్తడి తొడుగు స్వామివారికి వెండి ఆభరణాలను గనవరపు శారద రాజశేఖర్‌లు కోదండ రామాలయ ప్రతిష్ఠ ఉత్సవ నిర్మాణ కమిటీ సభ్యులతో కలిసి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోదాడ పట్టణంలో శ్రీ కోదండ రామచంద్రస్వామి దేవాలయ పునర్ ప్రతిష్టా మహోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా మాట్లాడుతూ.. శ్రీ కోదండ రామస్వామి వారి దేవాలయ పునర్ ప్రతిష్ఠ మహోత్సవం ఈనెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగే ప్రతిష్టాపన మహోత్సవంలో ఈ ప్రాంత ప్రజలందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ప్రజలందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ఠ ఉత్సవ నిర్మాణ కమిటీ సభ్యులు పైడిమర్రి వెంకటనారాయణ, పైడిమర్రి నారాయణరావు, గరిడేపల్లి లక్ష్మణరావు, పందిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నిషియన్ పోస్టును వెంటనే భర్తీ చేయాలి

*నార్కట్‌పల్లి, మార్చి 12 ప్రభాతవార్త*



గత సంవత్సర కాలంగా మండలంలోని అక్కెనపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నిషియన్ పోస్టును వెంటనే భర్తీ చేసి రోగుల ఇబ్బందులను నివారించాలని గ్రామ మాజీ ఎంపిటిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య ఒక ప్రకటన ద్వారా సంబంధిత అధికారులను కోరారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ఆమోదంపై హర్షం



**చిట్యాల, మార్చి 12, ప్రభాతవార్త:** ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకై మంత్రి మండలి సమావేశంలో ఆమోదించిన సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గ సహచరులందరికి మా ఆర్యవైశ్య మహాసభ తరపున ధన్యవాదములు తెలిపారు.

## బిఆర్ఎస్‌కు కౌన్సిలర్ రాజీనామా

*చిట్యాల, మార్చి 12, ప్రభాతవార్త:*



చిట్యాల మున్సిపల్ 10వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్ పార్టీకి రాజీనామా చేసునతన్నట్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. తన వ్యక్తిగత కారణంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోయిన తరువాత కింద స్థాయి నాయకులను, కార్యకర్తలను పట్టించుకునే వారు లేకుండా పోయారని అన్నారు. సన్నిహితులతో చర్చించి త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను తెలుపుతున్నారు.

# వంద రోజుల్లో 100కోట్లను నియోజకవర్గానికి మంజూరు

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**గుండాల ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రుల సహకారంతో ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు వంద రోజుల్లోనే 100 కోట్ల నిధులను మంజూరు చేయించడం జరిగిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగు స్కీములను అమలు చేయడం రిగిందన్నారు. త్వరలోనే రుణమాఫీ ప్రకటన వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మహిళలకు కోటి రూపాయల వరకు వడ్డీలేని రుణాలను ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రణాళిక రూపొందించారన్నారు. రూ.12కోట్లతో నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. స్పెషల్ డెవలప్మెంట్ నిధుల కింద ముఖ్యమంత్రి మరో రూ.10కోట్లను నియోజకవర్గానికి మంజూరు చేశారన్నారు. ఇందులో రూ.2కోట్లను గ్రామాల్లో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించేందుకు నిధులు గ్రామాల వారీగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కింద రైతులందరికీ రైతుబంధు నిధులను_వరలో రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ రైతంగానికి నాణ్యమైన విద్యుత్ సరఫరాను చేయడం జరుగుతుందన్నారు. నవాబ్ పేట రిజర్వాయర్ నుంచి సాగునీటి వనరులను గుండాలకు రప్పించడం జరుగుతుందన్నారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణారెడ్డి, నూనె ముంతల వెంకటేశ్వర్లు, రావుల హరిత దేవి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల బిక్షం, మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రాంరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల రాజరత్నం, నాయకులు పొన్నగాని నారాయణ, ఇమ్మడి దశరథ, చిందం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ విద్యార్థుల పరీక్షా కేంద్రాలు పరిశీలన





**-జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**

**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. మంగళవారం ఆమె నల్లగొండ జిల్లా కేంద్రంలో ఇంటర్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పలు పరీక్ష కేంద్రాలకు వెళ్ళి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ముందుగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రానికి వెళ్ళి ఆ కేంద్రానికి కేటాయించిన విద్యార్థులు, హాజరైన, గైర్హాజరైన విద్యార్థులు, తదితర విషయాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మున్వర్ అమీనాతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రగతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షలు సవ్యంగా నడుస్తుండడం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. తక్కిన పరీక్షలను సైతం ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, నిర్వాహకులను ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్,డిపార్ట్మెంట్ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల పట్ల ఆత్మవిశ్వాసం కలిగేలా ఫ్లాగ్ మార్చ్



**– జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఐపిఎస్**

**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు తాము ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం, బరోసా, భద్రత కలిగేలా జిల్లా పోలీసులు ఐటిబిపి కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించడం జరిగింది అని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. పట్టణ కేంద్రంలో జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతును క్లాక్ టవర్, వీటి కాలనీ హనుమాన్ టెంపుల్, యల్.వి కమార్ పెట్రోల్ బంక్, శివాజీ నగర్, చందమామ టవర్స్ రామగిరి మీదిగా క్లాక్ టవర్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికి ఎన్నికల పట్ల భద్రత బరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలోని అన్ని మండలాలలోఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందకు జిల్లా పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుద బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు. బందోబస్తు మాత్రమే కాకుండా డబ్బు, మధ్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్టులలో పకడ్బందీగా బందో బస్తు ఏర్పాటు చేయడం జరిగిం దని తెలిపారు. ఈ కార్యక్రమం లో నల్లగొండ డిఎస్పీ, శివరాం రెడ్డి మరియు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు

**జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**




**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవనములో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు ప్రస్తుతం అన్ని రంగాలలో రాణిస్తున్నారు అని ఒకవైపు ఇంటి పని చేస్తూనే ఉద్యోగాలు చేస్తూ కుటుంబానికి ఆదాయాన్ని సమకూరుస్తున్నారని కలెక్టర్ అన్నారు. సమాజంలో సమానత్వాన్ని తీసుకువచ్చేందుకు ముందుగా ప్రతి మహిళ తన ఇంటి నుండే ప్రారంభించాలని, పిల్లలను పెంచడంలో ఎలాంటి వ్యత్యాసాన్ని చూపించవద్దని, ప్రతి మహిళ ఒక తల్లి అని, ముందు మన



ఇంటి నుండే ఇలాంటి మంచి పని ప్రారంభమవుతే మనం అనుకున్న లక్ష్యం సాధించడం సులభమని అన్నారు. పిల్లలకు విద్యానందించాలని, ప్రత్యేకించి బాలికలు తప్పనిసరిగా చదువుకునేలా చేయాలని, చిన్నప్పటి నుంచే వారిలో వివక్షత లేని సమాజం గురించి తెలియజేస్తే భవిష్యత్తులో సమానత్వం కలిగిన సమాజ నిర్మాణానికి వారు కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో పాటు మహిళా ఉద్యోగినులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ బ్యాంక్ ఏటిఎంలో చిరిగిన నోట్లు లభ్యం





**మర్రిగూడ, మార్చి 12, ప్రభాతవార్త:** మర్రిగూడ సెంట్రల్ బ్యాంకు ఏటీఎంలో ఇటీవల డ్రా చేసినా డబ్బులు చిరిగినవి, ప్లాస్టర్ అంటించినవి లభ్యం కావడం కలకలం రేపింది. మర్రిగూడ మండల కేంద్రంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బట్లపల్లి గ్రామానికి చెందని కేశవుని గణేష్ గౌడ్ హాస్పిటల్ అత్యవసరంగా ఏటిఎంలో నుంచి 9000 రూపాయలు డ్రా చేశారు అందులో ముఖ్యంగా ప్లాస్టర్ అంటించినవి, చిరిగి పోయినవి ప్రత్యక్షం కావడంతో కస్టమర్ కంగు తిన్నాడు. వెంటనే మర్రిగూడ బ్యాంకు మేనేజర్ను సంప్రదించగా తనను నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరించారని, ఇలాంటివి మా బ్యాంకు నుండి పొరపాట్లు జరగవని బుకాయించారంటూ బాధితుడు లబోదిబోమన్నాడు. ఈ విషయంపై మర్రిగూడ ప్రభాతవార్త మేనేజర్ను వివరణ కోరగా ఇట్టి డబ్బులు ఏటిఎంలో నుంచి డ్రా కావడము ఫేక్ అని అభివర్ణించారు. కావాలని కస్టమర్లు తప్పుదోవ నా పట్టిస్తున్నారని మేనేజర్ వివరణ ఇచ్చారు. ఏది ఏమైన ఇటీవల విధివిధానములో పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు అక్కడక్కడ చర్చించుకోవడం కోసమెరుపు.